# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 4, సెప్టెంబర్, 2023 | 16 పేజీలు


## 28వ డివిజన్ ప్రజలతో సమావేశమైన మంత్రి గంగుల

సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి గంగుల



16లో..

## బదిలీలు, పదోన్నతులకు

# మోక్షం



- కోర్టు తీర్పుతో నిరీక్షణకు తెర
- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- ఈ నెల 12న సీనియారిటీ జాబితా ప్రకటన
- అక్టోబర్ 3న బదిలీల ఉత్తర్వులు

వివరాలు 2 లో..

ప్రభాతవార్త, జగిత్యాల : సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు సుదీర్ఘ పోరాటం చేశారు. ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులు కల్పించకపోవడంతో దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. 2015లో పదోన్నతులు కల్పించారు. 2017లో బదిలీలు చేశారు. ఆ తరువాత ఇంత వరకు బదిలీలు, పదోన్నతులు కల్పించలేదు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీలు జరపాలని నిర్ణయించి కటాఫ్ డేట్ ఫిబ్రవరి 1గా నిర్ణయించి ఈ ఏడాది జనవరిలో దరఖాస్తులను స్వీకరించింది. కొందరు ఉపాధ్యాయులు దరఖాస్తులు కూడా చేసుకున్నారు.



## నేడు, రేపు జిల్లాకు

# భారీ వర్ష సూచన



- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- నీటి ప్రవాహం ఉన్న లో లెవల్ వంతెన, రోడ్లలో హెచ్చరిక ఫ్లెక్సీలు, మానిటరింగ్ ఆఫీసర్ ఉండాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో..

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. జిల్లాలో వర్షాలతో ఒక్క ప్రాణ నష్టం జరుగకుండ అధికారులు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## జమిలి ఎలక్షన్ రావడంతో అభ్యర్థుల్లో

# గందరగోళం

- రెండు ప్రధాన పార్టీలలో వీడని ఉత్కంఠ
- ఎన్నికలలో పోటీ చేయాలని సిద్ధమైన నేతలు
- ఆశావాహుల్లో చిగురిస్తున్న ఆశలు

గోదావరిఖని, ప్రభాతవార్త : ఒకే దేశం... ఒకే ఎన్నిక లాంటి బృహత్తరమైన నినాదంతో జమిలి ఎన్నికలు అనే తాజా నినాదం తెరపైకి రావడంతో అభ్యర్థులలో గంధరగోళం ఏర్పడింది. రాష్ట్ర శాసన సభకు సాధారణ ఎన్నికలు సమాయత్తం అవుతున్న దశలోటే కేంద్ర ప్రభుత్వం తాజాగా జమిలి ఎన్నికలు అనే సరికొత్త నినాదం తెరపైకి తేవడంతో ఎన్నికలకు సమాయత్తం అవుతున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులలో తీవ్ర ఉత్కంఠ మొదలైంది.



వివరాలు 2 లో..

## కొట్టుకుపోయిన కల్వర్టులు..

# జనాలకు తప్పని కష్టాలు

- వరద ఉధృతికి మూలవాగు పై కనిపించని రోడ్లు
- శాశ్వత పరిష్కారం చూపాలంటున్న స్థానికులు
- వానకాలంలో మూలవాగు పరివాహక పల్లెల అవస్థలు
- నిధులు ఉన్న మరమ్మతులు చేపట్టని అధికారులు

బావుసాయిపేట-వెంకట్రావుపేట గ్రామాల మధ్య కొట్టుకుపోయిన కల్వర్టు



కోనరావుపేట,ప్రభాతవార్త : వానకాలం వచ్చిందంటే మూలవాగు పరివాహక గ్రామాల ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. వాన కాలం వెళ్లె వరకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని బతకాల్సి న పరిస్థితి దాపురించింది. ఎందుకంటే మూలవాగు పరివాహక గ్రామాలకు ఇతర గ్రామాలతో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. మూలవాగు పై కాజ్‌వేలు నిర్మాణం చేపట్టినప్పటికి, ప్రతి వాన కాలంలో వరద ఉధృతికి కొట్టుకుపోయి, రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోతున్నాయి.



2లో..

# బదిలీలు, పదోన్నతులకు మోక్షం

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో బదిలీల షెడ్యూల్ ప్రకటించగా స్పౌజ్ బదిలీల విషయంలో 10 పాయింట్లు ఇవ్వవద్దని పలువురు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా స్టే ఇచ్చింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాత్కాలికంగా బదిలీలను ప్రభుత్వం నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు అన్ని విషయాలను పరిశీలించి విచారించిన కోర్టు బదిలీలు, పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం ఇందుకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించింది. గతంలో బదిలీల నిమిత్తం చేసుకున్న ధరఖాస్తులను సైతం పరిగణనలోకి తీసుకుని నేటి నుండి చేసుకునే ధరఖాస్తులు కూడా స్వీకరించి సీనియారిటీ జాబితాలను రూపొందించనున్నారు. గతంలో బదిలీల కోసం రాష్ట్రంలో 78 వేల ధరఖాస్తులు అందినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో 58 వేలు సక్రమంగా ఉన్నట్లు వారు మాత్రమే బదిలీలకు అర్హులని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం బదిలీలకు కటాఫ్ తేది సెప్టెంబర్ 1గా నిర్ణయించడంతో ధరఖాస్తులు కూడా మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బదిలీలు, పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. నేటి ను ండి ఈ నెల 5 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించనున్నారు. నేటి నుండి ప్రారంభమయ్యే బదిలీల ప్రక్రియ అక్టోబర్ 3న ముగియనుంది. కోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు అదనంగా ఇచ్చే 10 పాయింట్లను తొలగించారు. ముందుగా ఈ నెల 15న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలను చేపట్టి ఆ తరువాత స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పిస్తారు. ఈ నెల 23, 24న వారిని బదిలీ చేయనున్నారు. ధరఖాస్తులు చేసుకున్న అనంతరం ఈ నెల 6, 7న ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీలను జిల్లా విద్యాశాఖ అధికారులకు అందజేయాలి. 8, 9న ధరఖాస్తులు చేసుకున్న ఉపాధ్యాయుల పేర్లను డిస్‌ప్లే చేస్తారు. 10, 11న ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. 12, 13న సీనియారిటీ జాబితా ప్రకటిస్తారు. 14న ఎడిట్ ఆప్షన్‌లు ఉంటాయి. 15న ఆన్‌లైన్ ద్వారా ప్రధానోపాధ్యాయుల బదిలీ జరుగుతుంది. 16న ప్రధానోపాధ్యాయ పోస్టుల ఖాళీలను ప్రకటిస్తారు. 17 నుండి 19 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌ను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియ జరుగుతుంది. 20, 21న ఖాళీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రకటిస్తారు. 21న స్కూల్ అసిస్టెంట్‌లకు వెబ్ ఆప్షన్లు ఉంటాయి. 22న ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 23, 24న స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీలు జరుగుతాయి. 24న స్కూల్ అసిస్టెంట్‌ల ఖాళీలు ప్రకటిస్తారు. 26 నుండి 28 వరకు సెకండరీ గ్రేడ్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తారు. 29 నుండి అక్టోబర్ 1 వరకు ఎస్‌జిటిల బదిలీలకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చారు. అక్టోబర్ 2న ఎస్‌జిటి ఎడిట్ ఆప్షన్లు ఉంటాయి. అక్టోబర్ 3న ఎస్‌జిటి, భాషా పండితులు, పిఇటిల బదిలీలు జరుగుతాయి. 5 నుండి 19 వరకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. ఏకకాలంలో నిర్వహిస్తారు. స్కూల్ అసిస్టెంట్లు పదోన్నతుల ద్వారా భర్తీ అయిన స్థానాల్లో ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేస్తారు. అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. సీనియారిటీ జాబితాను రూపొందించేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సైతం విద్యాశాఖ విడుదల చేయాల్సి ఉంది. జనవరిలో బదిలీలకు సంబంధించి షెడ్యూల్‌లో పలు మార్పులు చేశారు. ఉపాధ్యాయులు 8 సంవత్సరాలు, ప్రధానోపాధ్యాయులు 5 సంవత్సరాలు ఒకే చోట పనిచేస్తుంటే బదిలీ చేస్తారు. కటాఫ్ డేట్ సెప్టెంబర్ 1గా నిర్ణయించడంతో మరి కొంత మందికి బదిలీలు జరిగే అవకాశం ఉంది. ఆన్ డ్యూటీ ఉపాధ్యాయ సంఘాల నేతలు సీనియారిటీలో 10 పాయింట్లు ఇవ్వడం సరైంది కాదని కోర్టు వ్యతిరేకించింది. పదవీ విరమణకు మూడేళ్లలోపు ఉంటే బదిలీలు చేయరు. సీనియారిటీ జాబితా రూపొందించేందుకు అందుకు అనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేయలేదని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీ పదోన్నతుల విషయంలో సమస్యలు ఏర్పడవచ్చుని భావిస్తున్నారు. ఈ విషయంలో స్పష్టత రావాల్సి ఉందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. వికలాంగుల విషయంలో 40 శాతం అంగవైకల్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు పేర్కొనగా జనవరిలో ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్‌లో 70 శాతం అంగవైకల్యాన్ని అర్హతగా గుర్తించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ ఏమి స్పష్టత ఇవ్వనుందో వేచి చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఏళ్ల తరబడి బదిలీలు, పదోన న్నతులకై నిరీక్షిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడ ం, కోర్టు తీర్పు ఇవ్వడంతో తెర పడింది.

# జమిలి ఎలక్షన్ రావడంతో అభ్యర్థుల్లో గంధరగోళం

ఇక రాష్ట్రంలో అధికార పార్టీ మూడవ సారి గెలుపు సాధించి, హ్యాట్రిక్ కొట్టాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత రెండు పర్యాయాలు అధికారం సాధించి ఏక చక్రంలా రాజకీయాలను అవలీలంగా ఒంటి చేత్తో తిప్పుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పార్టీ టికెట్లు కేటాయించారు. తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజక వర్గాలలో 115 అసెంబ్లీలకు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ కేటాయించి, ఇక అభ్యర్థుల చేతికి పగ్గాలు అప్పగించారు.

## పెద్దపల్లి జిల్లాలో...

ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో పెద్దపల్లి నుంచి దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం నుంచి కోరుకంటి చందర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాగా, గత ఎన్నికలలో ఓటమి పాలైన పుట్ట మధుకు ముగ్గురికి ఈ సారి మళ్లీ పార్టీ టికెట్ ఇస్తున్నట్లు పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటి జాబితాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పది మందికి పది అసెంబ్లీ నియోజక వర్గాలలో టికెట్లు ఖరారైనట్లు ప్రచారం జరుగుతుంది. అందులో మంథని నుంచి మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం నుంచి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, పెద్దపల్లి నుంచి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావులు ఉన్నట్లు ప్రచారంజరుగుతుంది. కాగా బిఆర్ఎస్ పార్టీలో ప్రకటించిన రామగుండం కోరుకంటి చందర్, పెద్దపల్లి దాసరి మనోహర్ రెడ్డి తదితరుల నియోజక వర్గాలలో అసమ్మతి వాదులు బలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. రామగుండంలో అయితే అయిదుగురు అసమ్మతి వాదులు ఐక్యమై ప్రచారం కూడా జరిపిన ఉధంతాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల నినాదం గనుక నిజం గానే అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కూడా కార్యాచరణ చేపట్టినట్లు కనిపిస్తుంది. జమిలి ఎన్నికల విధానం అమలులోకి తీసుకు రావడానికి అవసరమైన కీలకమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాతర మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చైర్మన్‌గా ఆయన సారథ్యంలో ప్రతిపక్ష నాయకులు, ప్రముఖ ఇతరుల సభ్యులను ప్రకటించింది. ఇక భాజాపా నిర్ణయం ప్రకారం పార్లమెంట్‌లో చట్టం రూపొందించడం తరువాయి చర్యగా ప్రముఖులు భావిస్తున్నారు. ఒక వేళ కేంద్రంలో అధికారంలో ఉన్న భాజాపా భావించచిన విధంగా దేశంలో జమిలి పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్‌లో జరగాల్సి న అసెంబ్లీ ఎన్నికలు దాదాపుగా మరో ఆరు నెలల కాలం ముందుకు పోతుంది. అంటే ప్రస్తుతం ఎన్నికలకు సూత్ర ప్రాయంగా అన్ని విధాలుగా సిద్ధమైన ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ లాంటి నాయకులను భవిష్యత్‌లో రాబోయే పరిణామాలు ఊహించని విధంగా జరుగుతాయన్న భయాందోళనలు మొదలయ్యాయి. ఇందులో ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరింత ఆందోళనకు గురవుతున్నారు.

# యాదాద్రీషుని కోవెలలో హిరో విజయ్ దేవరకొండ

**- విజయ్ దేవరకొండకు స్వాగతం పలికిన ఆలయ ఈవో గీతారెడ్డి, ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సినీ హీరో విజయ్‌దేవరకొండ, తమ్ము ఆనంద్ దేవరకొండ, తల్లిదండ్రులు, డైరెక్టర్, ఇద్దరు ప్రొడ్యూసర్లు, కెమెరామెన్‌తో సహా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు వారిని సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో గీతారెడ్డి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మా కుటుంబానికి చాలా సంతోషమైన సంవత్సరం స్వామివారికి కృతజ్ఞతలు తెలుపుకొని మొక్కుకోవడానికి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి గుడికి రావడం జరిగిందన్నారు. నేను గతంలో 10, 12 సంవత్సరాల ముందు ఈ ఆలయానికి రావడం జరిగిందని, కానీ యాదాద్రిని తెలంగాణ గవర్నమెంట్ డెవలప్ చేసిన తర్వాత ఇదే మొదటిసారి ఇంత అందమైన గుడి ఇంత పవర్ఫుల్ ఆలయంలో కూర్చుంటే చాలా ప్రశాంతంగా, చాలా సంతోషంగా అనిపించింది అని కొనియాడుతూ, ఇంత అందంగా పుణ్యం మనం చేసినందుకు తెలంగాణ గవర్నమెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యాదాద్రి ఆలయ సిబ్బంది కూడా చాలా బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారంటూ కృతజ్ఞతలు తెలిపారు. మాకు మా కుటుంబ సభ్యులకు, మైత్రి మూవీ మేకర్స్ కూడా చాలా సంతోషమైన సంవత్సరం అని తెలిపారు, వారికి నేషనల్ అవార్డు రావడం జరిగిందని, రెండు సినిమాలకి ఖుషి ఇంత పెద్ద సక్సెస్ ప్రజలు అందించారని, కావున మేమందరం వచ్చి స్వామివారిని దర్శించుకుని, అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇంత ప్రేమగా మా సినిమాలు ఆదరిస్తూ సక్సెస్‌ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు, రేపు జిల్లాకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్ష సూచనన దృష్ట్యా అధికారులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, చేపట్టాల్సి న చర్యలపై ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్‌లు, ఆర్‌డిఓలు, అన్ని ప్రభుత్వ జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రెవెన్యూ, మున్సి పల్, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య క్షేత్రస్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతవరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో సీరియస్‌గా దృష్టి పెట్టి సంబందిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఉంటూ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. నీరు ఓవర్ ఫ్లో అవుతున్న లో లెవెల్ వంతెనలు, రాకపోకలు సాగించే రోడ్లపై ప్రవహిస్తున్న నీటి వద్ద 24 గంటలు మానిటరింగ్ ఉంచాలన్నారు. జిల్లాలోని జలాశయాలు, చెరువుల నీటి మట్టాలను రౌండ్ ద క్లాక్ ఇరిగేషన్ ఇంజనీరులు కని పెట్టుకునేలా ఎఈఈలకు డ్యూటీలు వేయాలని జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. చెరువులు నిండిన చోట్ల ఓవర్ ఫ్లో అయిన చోట మానిటరింగ్ ఆఫీసర్‌లను వెంటనే నియమించాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న లో లెవల్ వంతెన, రోడ్లలో హెచ్చరిక ఫ్లెక్సీలతో పాటు మానిటరింగ్ ఆఫీసర్ ఉండాలని, ఒర్రెలు, వాగుల్లో నీటి ప్రవాహం ఉన్నందున వాటిని దాటి పంట క్షేత్రాలకు వెళ్లకుండ చూడాలని కలెక్టర్ తెలిపారు. లో లెవల్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణాల్లో పెద్ద డ్రైన్‌ల వద్దక వెళ్లి ప్రమాదాల బారిన పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలని మ్యాన్ హోల్‌లు మూసి ఉంచాలన్నారు. ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు తమ మండలాల పరిధిలో పరిస్థితులను కనిపెట్టుకుంటూ సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. నెల రోజుల్లో ప్రసవాలు జరిగే అవకాశం ఉన్న గర్భిణీలను వెంటనే జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఈ రాత్రి తక్షణమే తహసీల్దార్‌లు, సంబందిత మెడికల్ ఆఫీసర్లను సమన్వయం చేసుకుని తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామాలు, ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. విద్యుత్ అంతరాయం జరగకుండ, ప్రమాదాలు, కరంట్ షాక్‌లు జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్న ఇండ్ల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి, డిపిఓ రవీందర్, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, మున్సి పల్ కమిషనర్‌లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన కల్వర్టులు..



మొదటి పేజీ తరువాయి

కోనరావుపేట మండలం వట్టిమల్ల-నిమ్మపల్లి, బావుసాయిపేట-వెంకట్రావుపేట, మామిడిపల్లి-నిజామాబాద్ గ్రామాల మధ్య ఆదివారం కురిసిన వానకు మూలవాగు ఉధృతికి కల్వర్టులు పూర్తిగా కొట్టుకుపోయాయి. వానకాలం ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలకు మూలవాగు పై ఉన్న కల్వర్టులు కొట్టుకుపోవడంతో, రాకపోకలను పునరుద్ధించేందుకు తాత్కాలికంగా మట్టి రోడ్డులు వేశారు. ఆదికాస్త ఈ వర్షంతో కాస్త తిరిగి కొట్టుకుపోయాయి. దీంతో తిరిగి మూలవాగు పక్కన ఉన్న గ్రామాలకు ఇతర గ్రామాలతో పూర్తిగ సంబంధాలు తెగిపోయాయి. కాగా అధికారుల నిర్లక్ష్యానికి ప్రతి యేటా వానలకు కల్వర్టులు కొట్టుకుపోయి, ప్రజలు కష్టాలు పడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం శాశ్వత పరిష్కారం మూలవాగు పై గ్రామాల మధ్య పూర్తి స్థాయి వంతెనలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసినప్పటికి, అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో, ఈ ప్రాంత ప్రజలకు శాపంగా పరిణమించింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, మూలవాగు వంతెన నిర్మాణాలను చేపట్టి, ప్రజలకు కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కుమార్తె వివాహం రోజే ఆగిన తండ్రి గుండె



శంకరపట్నం, ప్రభాత వార్త: కుమార్తె వివాహం రోజే ఓ తండ్రి గుండె ఆగిపోయిన ఘటన ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం అంబాల్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన ఎర్రల రాములు మంజుల అనే దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె లావణ్య వివాహం ఆదివారం మండలంలోని కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయంలో వివాహం ఏర్పాట్లను కుటుంబ సభ్యులు, రాములు చేస్తున్నారు. ఉదయం రాములు ఛాతిలో నొప్పి అంటూ ఒకేసారి కుప్ప కూలిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కేశవపట్నంలోని ఓ ఆర్ఎంపి వైద్యుని దగ్గరికి తీసుకెళ్ళగా అప్పటికే పరిస్థితి విషమించి రాములు మృతి చెందినట్లు వైద్యుడు తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు ఆకాశాన్నంటాయి. రాములు మృతితో శుభకార్యం జరగాల్సిన ఇంట్లో రోదనలు మిన్నంటాయి. రాములు మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతల జాబితాను ప్రకటించిన నిర్మల్ డిఈవో

నిర్మల్, ప్రభాతవార్త : రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారి జాబితాను నిర్మల్ డిఈవో రవీంధర్‌రెడ్డి ప్రకటించడం జరిగింది. నిర్మల్ జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా టీఎస్ ఆర్‌జెసి నిర్మల్ ప్రిన్సిపాల్ గంగా శంకర్, మంజులాపూర్ ఉన్నత పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పద్మ , కుంటాల ఉన్నత పాఠశాల నుంచి ఉపాధ్యాయుడు నారాయణ వర్మలు ఎన్నికైనట్లు వీరికి సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఈ అవార్డులు ప్రధానం చేస్తారని తెలిపారు.

అవార్డు గ్రహీతలు వారి మాటల్లో..

అవార్డు రావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. దానికి తోడు నా బాధ్యతను మరింత పెంచిందని నేను అనుకుంటున్నాను. అయితే ఇంతకుముందు కూడా 2019 నిర్మల్ జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా 2023 లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో కూడా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు రావడం సంతోషాన్ని కలిగించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా సేవలను గుర్తించి నాకు రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు ఇవ్వడం వలన నాయొక్క బాధ్యతను మరింత పెంచుతుందని ఎన్.గంగాశంకర్, ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే నా ఉపాధ్యాయ సహాయ బృంధం పూల నాకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నేను రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా ఎన్నికైనందుకు నాకు చాలా సంతోషంగా ఉందని మంజులాపూర్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ తెలిపారు. ఈ అవార్డు వలన నా బాధ్యతను మరింత పెంచిందని, అలాగే మా యొక్క సహాయ ఉపాధ్యాయ బృంధం నాకు అన్నివిధాలుగా సహకారం అందించారని వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

నాకు రాష్ట్రస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో సంతోషం ఇచ్చిందని, ఈ అవార్డుకు నా సేవలను గుర్తించి నాకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే మా పాఠశాల నుంచి మా ప్రధానోపాధ్యాయులు, మా పాఠశాల ఉపాధ్యాయ బృంధం నాకు అన్నివిధాల సహకారం అందించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, కుంటాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నారాయణ వర్మ తెలియజేశారు.

## బోగస్ ఓట్లను తొలగించాలని మంత్రి కిషన్‌రెడ్డికి వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో సీనియర్ బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇటీవల నిర్మల్‌లో జరిగిన మాస్టర్ ప్లాన్ ఉద్యమంలో స్థానిక పోలీసులు జరిపిన లాఠీచార్జి విషయంపై కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేయాలని అదేవిధంగా నిర్మల్ నియోజకవర్గంలో ఓటరు లిస్టులో అనేక తప్పిదాలు చోటుచేసుకోవడం ఒక ఇంటి నంబర్‌పై అనేక వార్డుల్లో ఇతర ప్రాంతాల వ్యక్తుల పేర్లు నమోదు కావడం, నిర్మల్ పట్టణ వార్డుల్లో బోగస్ ఓట్లు నమోదు కావడం,అధికార బీఆర్ఎస్ పార్టీ దొంగ ఓట్లను నమోదు చేయించడం పట్ల వీటిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి విచారణ జరిపించి బోగస్ ఓట్లు తొలగించాలని సీరియల్ నంబర్ ప్రకారంగా ఒక ఇంట్లో ఉన్న ఓట్లను క్రమపద్ధతిలో వచ్చే విధంగా ఉంచాలని కోరడంతో వెంటనే స్పందించి కేంద్ర ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసి వీటిమీద విచారణ జరిపిస్తామని హామీనివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, రాజు జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి గాదె విలాస్, సోన్ ఎంపిపి హరీష్‌రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన కంది వంశీ రెడ్డి(23) తండ్రి సమ్మిరెడ్డి మద్యానికి బానిసై డబ్బుల కోసం తల్లిదండ్రులతో గొడవపడి జీవితంపై విరక్తి చెంది శనివారం పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న అతని తల్లిదండ్రులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడి నుంచి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. అతని తండ్రి కంది సమ్మిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ తెలిపారు.

## వడ్డెర సంక్షేమ సంఘ నూతన కమిటీ ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 6వ వార్డు ఎకీన్‌పూర్‌లో ఏఐటీయూసీ అనుబంధ వడ్డెర సంఘ కులస్తులు నూతన కమిటీని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు, జిల్లా కార్యదర్శి ఎండి.ముత్రం, దామ రమేష్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా వేముల వెంకటి, ఉపాధ్యక్షులుగా బోదాసు మల్లయ్య, కార్యదర్శిగా వేముల నరేష్, కోశాధికారిగా అలకుంట అశోక్, సహాయ కార్యదర్శిగా బోదాసు గంగారాం, కార్యవర్గ సభ్యులుగా వేముల రాములు, గుంజె వెంకటి, రాజం, చిన్నయ్యలు ఎన్నికయ్యారు.

## రైతు భీమా కాదు, రైతుకి భరోసా కావాలి

ఖానాపూర్, ప్రభాతవార్త : రాజురాలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు వినోద్ నాయక్ పరామర్శించారు. ఈసందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ చనిపోయాక 5 లక్షలు రైతుబీమా ఇస్తున్న అని ప్రతీ రైతుని ఆత్మహత్యకి ప్రేరేపిస్తున్నాడు అని, తెలంగాణ వస్తే రైతుల ఆత్మహత్యలు ఉండవు అని చెప్పి అధికారంలో కూర్చున్న దొర పాలనలో ఇంకా ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. అంటే ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి అంటే దొర పాలన ఎంత అద్భుతంగా సాగిందో అర్థం చేసుకోవాలి అని అన్నారు. తెరాసా పాలనలో ఆత్మహత్యల చేసుకున్న ఏ ఒక్క తెరాసా రాజకీయ నాయకుడు కనిపించడు అని, కానీ ఆత్మహత్య చేసుకున్న రైతు గ్రామానికి ఐదుగురు కనిపిస్తారు అని అలాంటప్పుడు కేసీఆర్ రైతు బాంధవుడు ఎలా అవుతాడు అని అన్నారు. ఐదు నెలల ముందు అభ్యర్థులని ప్రకటించడంలో ఉన్న శ్రద్ధ ఐదు వేళ్ళ నోట్లో వెళ్లనికి కారణం అవుతున్న రైతుని పట్టించుకొనే శ్రద్ధ లేదు అంటే ఎంత పెద్ద రాజకీయ నాయకుడో అర్థమవుతుందని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా గంజాయి సేవిస్తూ తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

- పట్టణ సిఐ ఉపేందర్
- 120 గ్రాముల గంజాయి,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

గంజాయి మత్తు పదార్థాలను సేవించిన,అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సిఐ ఉపేందర్ అన్నారు.ఆదివారం నిర్వహించిన సమావేశంలో పట్టణ సిఐ ఉపేందర్ మాట్లాడుతూ శనివారం కాలేజి గ్రౌండ్‌లో ఒక వ్యక్తి గంజాయి తగుతుండగా నమ్మదిగిన సమాచారం మేరకు నవీన్ అదుపులోకి తీసుకొని 120 గ్రాముల గంజాయి ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రిమాండ్ తరలించడం జరిగిందని సిఐ తెలిపారు. యువతకు గంజాయి లాంటి మత్తు పదార్థాలను సరఫరా చేయడం తాగడం చట్ట రీత్యా నేరం అని అన్నారు. గంజాయి సంబంధిత సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ వారికి డయల్ 100 సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండ వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## పిడుగుపడి వ్యక్తి మృతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని బివైనగర్‌కు చెందిన పడిగే సతీష్ వ్యక్తి పిడుగు పడి మృతి చెందాడు.ఆదివారం బివైనగర్ చెందిన సతీష్ అనే వ్యక్తి క్రికెట్ ఆడుకో వడానికి బయటకు వెళ్లాడు. వర్షం కురుస్తుందని చింత చెట్టు కిందకి వెళ్లడంతో పిడుగుపడి మృతి చెందాడు.సతీష్ పట్టణంలో ఒక మోకనిక్ జీవనం కొనసాగిస్తున్నాడు.గతంలో అతని అన్నయ్య మృతి చెందడం జరిగిందని అన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

-నగదు, సెల్‌ఫోన్‌ల స్వాధీనం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం సమీపంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో రూ.7,280ల నగదుతో పాటు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాట ఆడుతున్న సిరిసిల్లకు చెందిన అంజనేయులు, రవి,వెంకటేశం,స్వామి, మర్తన్‌పేట గ్రామానికి చెందిన అంజయ్యల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజనేయులు వివరించారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరికలు

... గులాబీ కండువా కప్పి పార్టీలోకి

ఆహ్వానించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో ఆదివారం సిర్పూర్ మండలం పారిగాం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలు చేరారు. గొర్లపల్లి విఠల్, మన్నెంపల్లి విలాస్, బెడికల శంకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) మండల కోఆప్షన్ మెంబర్ కిజర్, మనార్కర్ ఉమాజీ, ఇప్పత్, బోర్కుట్ తులసిరాం, ముడిమడుగుల పెంటయ్య, హాజీం ఖాన్, బిబ్బెర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,3సెప్టెంబర్,ప్రభాతవార్త:
కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు వయోజనులైన వారందరినీ నిర్ణీత సమయంలోగా ఓటర్లుగా నమోదు చేయడంతోపాటు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకొరకే ప్రత్యేక శిభిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు.దీనిలోభాగంగా ఆదివారం మండలంలో 48 పోలింగ్ కేంద్రాలలో స్థానిక బూత్‌స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాలలో కొత్త ఓటరు ధరఖాస్తులతో పాటు డబల్ ఓట్లు, చనిపోయినవారి ఓట్ల తొలగింపు సవరణలపై ధరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు.ఈ నెల 2,3 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక శిభిరాలలో ఫారం 6ద్వారా సుమారుగా87,ఫారం 7 ద్వారా 191,ఫారం 8ద్వారా 39మంది ధరకాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ శిభిరాలను ఆయా సూపర్వైజర్లు స్వయంగా పర్యవేక్షించి బూత్‌స్థాయి అధికారులకు పలు సూచనలు చేయడంతోపాటు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సహకారంతో ఎలాంటి తుప్పులు లేకుండా అప్రమత్తంగా,పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి సహక రించాలని ,ఈనెల 11వరకు నూత నంగా ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని,ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరార ు.ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు,ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్,తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముత్యాలమ్మ జాతర

మఠంపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
గ్రామ దేవతల జాతర్లు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని యాతవాకిళ్ల గ్రామంలో బోనాల పండుగకు ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకొనిపూజా కార్యక్రమాల్లో పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పిస్తే వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖ శాంతులతో ఉంటారని తెలంగాణ పల్లెల్లో గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించడం ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీ వస్తుందని ఆయన అన్నారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పల్లె దవాఖానా భవనానికి శంకుస్థాపన చేశారు. ముందుగా వర్ధాపురం గ్రామంలో బోనాల పండుగలో పాల్గొని యాతవాకిళ్ల విచ్చేసిన



ఆయనకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

వలిగొండ, ప్రభాతవార్త :
ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. ఆదివారం వలిగొండ పట్టణంలోని ప్రభుత్వ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌లు 250,251,252,253లో కొనసాగుతున్న సవరణ, నమోదును ఆయన తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరిని ఓటరుగా నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటు నమోదు కేంద్రాలలో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని అన్నారు. నూతన ఓటరు నమోదు ఫారం 6, తొలగింపు కొరకు



7, అర్హులందరూ ఫారం 8తో ధరఖాస్తు చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీ.శ్రీనివాసరెడ్డి, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్న స్థితిలో 50 ఫీట్ల రహదారి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని సరస్వతి శిశుమందిర్ సమీపంలో ఉన్న 50 అడుగుల రహదారి గుంతలమయమై అధ్వాన్నస్థితికి చేరుకుంది. చిన్న వర్షం కురిసినా గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా కమలానగర్, పాతనేరేడుచర్ల, శివాజీనగర్, విదా ్యనగర్ తదితర ప్రాంతాల నుండి ప్రతి నిత్యం కొంతకాలం నుండి ఈ రహదారిని పరిరక్షించాలని స్థానికులు ఉద్యమిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సిసి రోడ్డును నిర్మించి స్థానికుల ఇబ్బందిని తొలగించాలని కోరుతునా న్నరు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త
హుజూర్‌నగర్‌లో పట్టపగలే ఇరువర్గాలు కత్తులు, గొడ్డళ్లతో దాడులు చేసుకున్న సంఘటనలో ఒక వ్యక్తి తలకు తీవ్రగాయాలై, మరో నలుగురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా బాలస్వామి అనే వ్యక్తి ఇంటిపై ఆంధ్ర ప్రాంతం గిద్దలూరుకు చెందిన వ్యక్తులు 2 కార్లు, బొలేరా వ్యాన్‌ల వంటి హనాల్లో వచ్చి బాలస్వామి ఇంటిపై మూకుమ్మడిగా దాడి చేశారని, ఇంటిలో ఉన్న ఫర్నీచర్, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారన్నారు. అడ్డు వచ్చిన వారిపై కత్తులు, చాకులు, పొడుగు కత్తులతో దాడికి పాల్పడ్డారన్నారు. గొడవకు అసలుకారణం రాఖీ పండుగ రోజు మాటకు మాట పెరిగి చిన్న గొడవ అయిందన్నారు. నాగేశ్వరరావు అనే వ్యక్తి ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి రౌడీలను తీసుకు వచ్చి బాలస్వామి ఇంటిపై మూకుమ్మడిగా దాడులు చేశారని స్థానికులు ఆరోపిసు_్తనా న్నరు.

# యాదాద్రి ఆలయం మాడవీధులలో పాదరక్షలతో భక్తులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయ ప్రాంతంలో ఆదివారం భక్తులు ఆలయ పవిత్రతకు భంగం వాటిలేల ఆలయ మాడ వీధులలో పాదరక్షలతో తిరుగుతూ పశ్చిమ రాజగోపురం వద్ద గల వేయించేపు మండపం వరకు రావడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ అధికారులు కానీ ఆలయ భద్రత సిబ్బంది కానీ నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ పవిత్రమైన ఆలయానికి వచ్చే భక్తులు ఈ విధంగా పాదరక్షలతో తిరగడం పట్ల భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యువతకు నిరుద్యోగ భృతి అందిస్తాం

గుండాల ప్రభాతవార్త:
మండలంఓలని తుర్కలషాపురం గ్రామంలో కాంగ్రెస్ పాఈర్ట ఆధ్వర్యంలో దళిత వాడలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, న్రపతి నిరుద్యోగునికి మూడు వేల నిరుద్యోగ భృతి ప్రతినెల అందిస్తామని అన్నారు. 2 లక్షల వరకు బ్యాంకు లోన్లు మాఫీ చేస్తామని అన్నారు. దళిత డిక్లరేషన్‌లో భాగంగా పదో తరగతి చదివిన దళితులకు రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15వేలు, డిగ్రీ పాస్ అయిన వారికి రూ.20వేలు, పీజీ పాస్ అయిన వారికి రూ.5లక్షలు అందించి ఉన్నత విద్య కోసం వాళ్ళని ఆదుకుంటామని అన్నారు. దళితుల అందరికీ కూడా ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు. దళితుల అందరికీ కూడా ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఈరోజు ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమీ లేదని అన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 500కు గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో బీసీలను గౌడ్స్‌ను గొల్ల కురువలను ఇతర అన్ని కులాలను మోసం చేసి కేసీఆర్ కుటుంబం బాగు పడింది అని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సంపాదన మీద ఉన్న సోయి అభివృద్ధి మీద లేదని, ఈ ప్రాంతం అన్ని రకాలుగా వెనుబడిపోయిన పట్టించుకున్న నాధుడే కరువైపోయాడాని అన్నారు. ఈరోజు దళిత బందిస్తా గోర్లు ఇస్తా బర్లిస్తా



అని మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు మీ ముందుకు వస్తున్నారని అన్నారు. దళితలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆ తర్వాత గ్రామస్థులు, కార్యకర్తలతో పల్లె నిద్ర చేశారు. ఉదయం గ్రామంలో కలయతిరుగుతూ రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఏలూరు రామ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, చిందం ప్రకాష్, గాని రామచంద్రు, అనపర్తి యాదగిరి, ఎంపీటీసీ కోర్ణ నరేష్, పొన్నగాని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ఆదిత్య ఎల్-1 విజయోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ఆదిత్య ఎల్-1 విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇస్రో ఆధ్వర్యంలో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి నిన్న ప్రయోగించిన ఆదిత్య ఎల్-1 విజయవంతం కావడం వల్ల దానిపైన విద్యా ర్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరికిరణ్‌రావు మాట్లాడుతూ ఇది సూర్యుడిని పరిశీలించడానికి అంకితం చేయబడిన మొదటి భారతీయ మిషన్ నిగర్ షాజీ ఈ ప్రాజెక్టు డైరెక్టర్. ఇది 2 సెప్టెంబర్ 2023న 11.50 ఉదయంకి పిఎస్ఎల్‌వి-సి 57 లాంచ్ వెహికల్‌లో ప్రయోగిం చబడింది. ఆదిత్య ఎల్-1 అనేది సౌర వాతావరణాన్ని అధ్యయనం చేయడానికి ఒక కరోనాగ్రఫీ అంతరిక్ష నౌక, దీనిని ఇండియన్ స్పేస్ దీసెర్ఛ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)అనేక ఇతర భారతీయ పరిశోధనా సంస్థలు రూపొందిం చాయి. అభివృద్ధి చేశాయి. ఇది భూమికి సూర్యునికి మధ్య ఉన్న ఎల్1 లాగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఒక హాలో కక్ష్యలో భూమి నుండి సుమారు 1.5 మిలియన్ కి.మీ వద్ద చేర్చబడుతుంది. ఇక్కడ ఇది సౌర వాతారణం, సౌర అయస్కాంత తుఫా నులు, భూమి చుట్టూ ఉన్న పర్యావరణపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనిక రావు, అజిత, రజిత, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌చే ఆత్మీయ పెళ్లి కానుక

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చెట్‌పల్లి జమున-కీ.శే గంగాధర్ కుమార్తె ప్రణవి వివాహం సందర్భంగా తండ్రి లేకపోవడంతో ఆర్థి కంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ కన్న కూతురి వివాహానికి అష్టకష్టాలు పడుతున్న వారి కుటుంబ పరిస్థితిని గొల్లపల్లి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా మంత్రి వెంటనే వారి ఇంటికి వెళ్లి పెళ్లిచీర, రూ.10 వేలు తక్షణ ఆర్థిక సహాయంగా అందించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జలేంధర్, ప్యాక్స్ చైర్మన్ మాధవరావు, ఎఎంసి చైర్మన్ హనుమండ్లు, గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, చందోళి సర్పంచ్ రవి, బిసి సెల్ మండల ప్రెసిడెంట్ కిషన్, గొల్లపల్లి మండల యూత్ అధ్యక్షులు రవీంధర్, గొల్లపల్లి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, గొల్లపల్లి మండల యూత్ ఉపాధ్యాక్షులు రాజేంధర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యూత్ నాయకులు గంగాధర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రెసిడెంట్ గంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయ కులు రాజేంధర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రమేశ్, హోటల్



తిరుపతి, బిఆర్ఎస్‌వి జనరల్ సెక్రెటరీ యూత్ నాయకులు సూర్య, శోభన్‌గౌడ్, మహేశ్, తిరుపతి, వినోద్, మహేష్, నరేశ్, ఎర్రన్న, లక్ష్మినారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాధర్నాకు తరలివెళ్ళిన రుద్రంగి మండల ముదిరాజ్ సంఘం సభ్యులు

రుద్రంగి, ప్రభాత వార్త:



ఇటీవల సిఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే టిక్కెట్లలలో ముదిరాజ్‌లకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తలపెట్టిన ముదిరాజ్ మహాధర్నా కార్యక్రమానికి రుద్రంగి మండలం నుండి ముదిరాజులకు ఇటీవల టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే సీట్లలో కనీసం ఒక్క సీటు లేకపోవడం చాలా బాధకరమని అన్నారు. ముదిరాజులకు చట్ట సభల్లో 30 ఎమ్మెల్యే సీట్లు, 3 ఎమ్మెల్సీ సీట్లు, 2 మంత్రి పదవులు, 3 ఎంపి పదవులు, 4 జడ్‌పి చైర్మన్, నామినేటేడ్ పోస్టులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను పరిశీలించిన తహశీల్దార్ బి. యాకన్న

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి, రూపు నారాయణ పేట గ్రామాలలో పోలింగ్ బూత్ లను తహశీల్దార్ బి. యాకన్న సందర్శించారు. ఆదివారం పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో 171, 172, 173, 174 పోలింగ్ బూత్ లను, రూపు నారాయణ పేట గ్రామంలో 178 పోలింగ్ బూత్ లను పరిశీలించి, ఆయా గ్రామాల పోలింగ్ బూత్ ల బిఎల్ ఓ లకు ఓట్ల జాబితాలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు లేకుండా తొలగించాలని ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని వారికి పలు సూచనలు చేశారు.

# ఘనంగా కనకదుర్గా మాత అమ్మవారి జాతర ఉత్సవాలు

- పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త

రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ లెనిన్ నగర్, హనుమాన్ నగర్‌లోని 2ఎ మోరీ వద్ద రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం నిర్వహకుల ఆధ్వర్యంలో వారి కుల దైవమైన కనక దుర్గా మాత అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా ఆదివారం జరిగాయి. వేడుకలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వారితోపాటు కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి యుగేంధర్, బోండాల శ్రీనివాస్, పెర్క దేవేందర్, డాక్టర్ ధనాల చంద్రశేకర్, ధనాల అంజి, దుర్గా ప్రసాద్, ప్రకాష్, శ్రీనివాస్, రెల్లి కులస్తులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## నూతన నియామకం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మ వాడ ప్రజ్ఞ మున్నూరుకాపు గంగం రాజరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా అత్తినేని శ్రీనివాస్, అనంతుల పోచాలు, ములాసపు రాజన్న, చిట్ల రవి, ప్రధాన కార్యదర్శిగా మాసం రమేష్, కోశాధికారిగా జంగిలి మహేష్, ఉపాధ్యాక్షులుగా వొడ్నాల శంకర్, పుప్పాల గంగాధర్, సహాయ కార్యదర్శిగా పిట్ట రాజేష్, ప్రచార కార్యదర్శిగా జంగిలి చిట్టిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, కూసరి అనిల్ కుమార్, తాడెపు రమణ, గంగం లింబయ్య, వేణు, జిల్లాల పెద్దన్న, పిట్ట రాజం, కుల సభ్యులు పాల్గొన్నారు.

## పొలం పనులకు వెళ్లి వ్యక్తి అదృశ్యం

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన మైపాల్‌రెడ్డి(37) అదృశ్యమయ్యారు. ఆగష్టు నెల 11వ తేదిన పొలానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడని, సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులకు అడిగిన వెతికిన లాభం లేకపోయింది. గతంలో రెండు మూలు రోజులకు ఒకసారి వెళ్లి ఇంటికి వచ్చాడని కుటుంబ సభ్యులు తెలిపారు. నెల రోజులైన భర్త ఆచూకీ తెలియకపోవడంతో అతని భార్య కొండ్ర లత ఆదివారం రోజున సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు.

## క్షేత్రస్థాయి ఖేల్‌కూద్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిన కబడ్డీ జట్టు

ముధోల్, ప్రభాతవార్త :



ఈనెల 2,3వ తేదిలలో శ్రీ సరస్వతి విద్యాపీఠం శ్రీ శారదధామం హైదరాబాద్ నందు జరిగిన విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర ఖేల్‌కూద్ (ఆటల పోటీలు)లో తెలంగాణ ప్రాంతం తరపున ముధోల్ శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల బాలికల జట్టు కిశోరవర్గ బాలికల విభాగంలో పాల్గొని ఫైనల్లో కర్నాటక బాలికల జట్టుతో పోటీపడి ద్వితీయస్థానంలో నిలిచింది. గెలుపొందిన విద్యార్థుల జట్టుకు ప్రధానాచార్యులు సారథి రాజు, పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీలో చేరిన కోండ్రు మహేష్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోండ్రు మహేష్‌రెడ్డి, సాయికుమార్ ఆదివారం బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. మహేశ్వర్‌రెడ్డి వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# బిసి నాయకుడిగా కాంగ్రెస్ టికెట్ నూరు శాతం నాకే

**-స్పష్టం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటి గల బిసిలకు ప్రాముఖ్యతను ఇస్తూ కాంగ్రెస్ ఆధిష్టానం బిసి నాయకుడిగా నూటికి నూరు శాతం టికెట్ తనకే కేటాయిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రంలో అత్యధిక మెజారిటి గల బడుగు బలహీన వర్గాలు, ఎస్సి, ఎస్టి బిసి మైనార్టీలకు టికెట్లు కేటాయించి స్పష్టమైన విజయం సాధించిందని దీనిపై సాక్షాత్తు టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సైతం ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు టికెట్లు బిసి వర్గాలకు కేటాయించే విధంగా ప్రతిపాదించారాని గుర్తుకు చేశారు. 119 నియోజకవర్గాలు గల తెలంగాణ రాష్ట్రంలో 31 సీట్లు రిజర్వ్ ఉండగా మిగతా 88 సీట్లలో 40 నుండి 50 సీట్లు బిసిలకు కేటాయించే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అధిష్టానం పెద్దలపై ఒత్తిడి పెంచారాని ఇందులో భాగంగా అత్యధిక మెజారిటి గల బిసిలు నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ ప్రాంతంలోనే ఉన్నారాని, దీనిని పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ అధిష్టానం రెండు నుండి మూడు టికెట్లు బిసిలకు కేటాయించే ఆవకాశం ఉండగా కోరుట్లలో ఖచ్చితంగా తనకే టికెట్ ఖాయమని పూర్తి విశ్వాసంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రోల్ల హన్మండ్లు, కౌన్సిలర్ యామ రాజయ్య, ఎండి రైస్, సురభి ఆశోక్, కిషన్, కంటి హరికుమార్, పల్లికొండ ప్రవీణ్, అంబటి హనుమండ్లు, సంకు గంగాధర్, ద్వారక నాథ్, ఆకుల రాము, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకోవాలి

**-తహసీల్దార్ వీర్‌సింగ్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

అర్హులందరూ ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకోవాలని మల్లాపూర్ తహసీల్దార్ వీర్‌సింగ్ తెలిపారు. ఆదివారం మండలంలోని ముత్యంపేట హుస్సేన్ నగర్, నడికుడ, మొగిలిపేటగ్రామాలలో అర్హులైన వారందరికికొత్తగా ఓటర్లుగా నమోదు చేయాలని తహసీల్దార్ వీర్ సింగ్ బూత్ లెవల్ ఆదికారులకు సూచించారు. ఆదివారం మొగిలి పేటలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కార్య క్రమాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గి ఉండాలని అంతే బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆక్టోబర్ నెల వరు 18సం.లు నిండిన వారు ఓటరుగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9వ వరకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ సామల రాజేష్**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు పోలీస్ శాఖ వారు తెలియజేయునది ఈ నెల 9వ తేదీ వరకు మీపైన గానీ, మీకు తెలిసిన వాళ్ళపై గానీ ఏమైనా కేసులు ఉంటే వాటిని నేషనల్ లోక్‌అదాలత్ లో పరిష్కరించుకోవటానికి, కాంప్రమైజ్ అవటానికి అవకాశం ఉన్నది కాబట్టి సద్వినియోగం చేసుకోగలరని ఎస్సై సామల రాజేష్ కోరుతున్నారు. రోడ్డు ప్రమాద కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్‌కు సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, రాజీపడుటకు ఛాన్స్ ఉన్న కేసులు, పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి కేసులను ఈ నేషనల్ లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవటానికి ఇది చక్కటి అవకాశమంటున్నారు. తొందరపాటు నిర్ణయాలతో, ఆవేశాలతో జరిగిన గొడవల వల్ల అయిన కేసులతో జీవిత కాలం పాటు ఇబ్బందులు పడటంపై పశ్చాత్తాప పడి, ఇక నుండి కలిసి ఉంటాము అని అనుకునే వాళ్ళకు ఇదొక చక్కటి అవకాశం కాబట్టి మీరే ఆలోచించుకోండి, ఓ నిర్ణయానికి రండి అని ఎస్సై సామల రాజేష్ కోరుతున్నారు.

## సర్క్యులర్ జారీ చేసి ఇచ్చే తేదీలను ప్రకటించకుండా ఉండటంలో అంత్యమేమిటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



11వ వేతన బకాయిలు మొట్ట మొదటి సారిగా కోల్ ఇండియా కార్మికులకు ఆగస్టు నెల వేతనం తోటి సెప్టెంబర్ 3వ తేదీన ఏరియర్స్ ఒకేసారి చెల్లించారని, సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా ఇస్తామని సర్క్యులర్ జారీ చేసిన, ఇచ్చే తేదీలను ప్రకటించకపోవడం, రెండు వాయిదాలలో ఇస్తామని ప్రకటించడం వెనుక రాజకీయ ఆంతర్యం ఏమిటనీ బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం ఎత్తుగడలను కార్మికులు ఖండించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే సింగరేణి కార్మికులకు 23 నెలల ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దళిత యువకులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**-మండల అధ్యక్షులు పారునంది జలపతి**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



ఇటివల మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో దళిత యువకులు దొంగతనం చేశారనే నేపంతో చిత్రవధలు చేస్తూ, తీవ్రంగా కొట్టిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన చాకలి రాములు తన మేకలను దొంగిలించారనే నేపంతో దళిత యువకులైనా తేజ,కిరణ్ ను కాళ్ళు చేతులు కట్టేసి తలక్రిందులుగా వేలాడదీసీ క్రింద మంటపెట్టి నరకం చూపించిన రాములు అతని బార్య,కుమారున్ని అదుపులోకి వెంటనేఅదుపులోకి తీసుకోవాలని అన్నారు.ఇట్టీ అవమానాన్ని భరించలేక అదృశ్యమైన కిరణ్‌కు ఏమైనా అపాయం జరిగితే పూర్తిబాద్యత చాకలి రాములు కుటుంబం బాద్యత వహించాలని డిమాండ్‌చేశారు.బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని, రానున్న రోజుల్లో ఇలాగే దళితులపై దాడులు చేస్తే వారిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు..

## ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం ద్వితీయ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం పోస్టర్లు విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బి విశ్రాంతి భవన్ ఆవరణలో మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు గుమ్ముల అశోక్ జర్నలిస్టులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ద్వితీయ మహాసభ సమావేశాలు ఈనెల 6వ తేదిన బుధవారం సికింద్రబాద్‌లోని మహబూబా కాలేజ్ హాలులో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు బండి సంజయ్, పొన్నాల లక్ష్మయ్య తదితరులు హాజరవుతారని అన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఆర్ఎంపి, పిఎంపిలకు ఆరోగ్యశ్రీ, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ప్రభుత్వం కేటాయించాలి

**-ఆర్ఎంపి, పిఎంపి ఆసోసియేషన్ అధ్యక్షుడు డా.బెజ్జారపు శ్రీనివాస్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఆర్ఎంపి, పిఎంపిలకు ఆరోగ్యశ్రీ, డబుల్‌బెడ్ రూం ఇళ్ళు ప్రభుత్వం కేటాయించాలని ఆర్ఎంపి, పిఎంపి ఆసోసియేషన్ అధ్యక్షుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికేట్లు అందజేసి వారికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు కేటాయించి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ఆర్ఎంపి, పిఎంపిల అభివృద్ధి ప్రభుత్వం రూ.100కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు డా.లక్ష్మణ్, డా.రాజు, డా.తిరుపతి, డా.శ్రీనివాస్, డా.సురేంధర్, డా.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణానికి ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్‌తో కలిసి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యే కాన్స్టెన్సీ డెవలప్‌మెంట్ నిధుల నుండి మంజూరైన రూ.4లక్షలతో రజక సంఘ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, పెద్ద మనుషులు ఎడ్లపల్లి స్వామి, అరెల్లి గంగాధర్, ఎడపల్లి శ్రీనివాస్, నడ్పి నర్సయ్య, నాయకులు జాజాల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి అధ్యక్షుడిగా సిరిపురం రవీంధర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మలా ్లపూర్ మండల కేంద్రంలో పద్మశాలి భక్త మార్కండేయ సేవా సంఘం అధ్యక్షుడిగా సిరిపురం రవీంధర్, ఉపాధ్యక్షుడిగా చిప్ప భరత్‌కుమార్, దైవశెట్టిగా పోతు గంగారాంలు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులను సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు రాష్ట్ర పద్మశాలి నాయకుడు సాంబారి ప్రభాకర్ మాట్లాడుతూ పద్మశాలి సంఘ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాల నుండి కృషి చేస్తున్నాను ఇంకా సంఘ సేవకై నేను ఎప్పుడు అందరి వెంట ఉండి సంఘ తోడ్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్ప శంకర్, చిన్న రఘు, చిన్నరాజం, సిరిపురం ఆనంద్‌కుమార్, మోర శ్రీనివాస్, సిరిపురం రవీంధర్, అందె సన్ని, ఊరెడి రవి, చిప్ప రాజశేఖర్, గూడూరి రవి, చింతకింది రాజు, కొండవత్తిని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

-కరీంనగర్ పోలీస్ కమీషనర్

ఎల్.సుబ్బరాయుడు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో ఉండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాలలో జనాన్ని సమీకరించకూడదని, జన సంచారం, అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ముదిరాజ్‌ల జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ముదిరాజ్‌ల జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని సిరిసిల్ల పట్టణంలో ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాక పోవడం వల్ల ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో మహా ధర్నా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు మా జనాభా ప్రకారం ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, తెలంగాణ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. హక్కుల సాధన కోసం భారీ వర్షాని సైతం లెక్క చేయకుండా ముదిరాజ్‌లు మహాధర్నా నిర్వహించడం జరిగిందని అన్నారు. 30 మంది శాసనసభ సీట్ల వరకు ముదిరాజులు అర్హులని టికెట్లు కేటాయిండం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాధన కోసం ముదిరాజులు అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. పార్టీలకతీతంగా మహాధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల భూమేష్, రెడ్డబోయిని గోపి, చొక్కల రాము, రేగుల మల్లికార్జున్, గొడుగు నర్సయ్య, అంజయ్య, రామ్‌గోపాల్, నాగరాజు రవి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాటలు మాని అభివృద్ధిపై చేతల్లో చూపెట్టాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి అంటేనే ఇదేనేమోనని, 5వ ఇంక్లయిన్ మోరీని చూస్తే అర్థమవుతుందని, మాటలు మాని అభివృద్ధిని చేతల్లో చూపెట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్క రోజు వర్షానికే 5వ ఇంక్లయిన్ మోరీ వరదల్లో చిక్కి ఆర్టీసీ బస్సు కదలలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. ప్రధాన మురికి కాలువల నిర్మాణం లేకపోవడం వల్ల వర్షం నీరు అంతా రోడ్డుపై నిలిచి, ఈ రోడ్డుపై వెళ్తున్న ప్రజలకు, వాహనదారులకు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే, అభివృద్ధి అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అభివృద్ధిపై ప్రకటనలు మాని చేతల్లో చూపెట్టాలని ఆయన హితవు పలికారు.

# పుస్తె, మట్టెల అందజేత



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్‌కు చెందిన బాణాల నాగమణి తిరుపతి చారి దంపతుల కుమార్తె లత వివాహానికి ఎమ్మెల్యే చందర్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక ఇందిరమ్మ కాలనీలోని యువతీ కుటుంబ సభ్యులకు వారి నివాసానికి వెళ్లి పుస్తె, మట్టెలను స్థానిక కార్పొరేటర్ ఎన్.వి.రమణా రెడ్డి, విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ నాయకులు జూల అవినాష్ తదితరులున్నారు.

# వివాహ వేడుకల్లో జడ్పీటిసి నాగం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన బూర్ల మల్లేశం కూతురు నవత వివాహ వేడుకలతోపాటు చందుర్తి రెవెన్యూ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ దిలీప్ కుమార్, బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం వంశీ రెడ్డి వివాహ వేడుకల్లో చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బండపల్లి మాజీ ఎంపిటిసి మస్కు పద్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు కనకరాజు, కర్ణాకర్ తదితరులున్నారు.

# ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ

చందుర్తి, ప్రభాతవార్త.



18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో యువతి, యువకుల నుంచి బిఎల్ఓలు దరఖాస్తులు స్వీకరించారు. ఈ నెల 2, 3వ తేదీల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. చందుర్తి మండలంలో ఆదివారం పోలింగ్ కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి పరిశీలించారు. రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 200 పైగా దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మండలంలోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, చేరారు. ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు చీర అజయ్, ఉమ్మల రాకేష్, జునుమాల విజయ్, మేడి రాజ్‌కుమార్, నోముల శ్రీకాంత్, అనవేన శ్రీనివాస్, అనవేన సతీష్, జునువాల అశోక్, ముష్కె సతీష్, ముస్కు వంశీ, కొమ్ము పవన్, నూనె సందీప్, పెంట శివ కుమార్, గొడుగు రాజు, జునుమాల అఖిల్, మస్కు రంజిత్, పైడిపల్లి సతీష్, మామిడి కార్తిక్, బండారి సంపత్, ముష్కె రవి, చీర మల్లయ్య, చీర సదయ్య, ఉమ్మల్ల లింగయ్య, రానవేన వెంకట్రాజం, వంగ మహేష్, ముష్కె అజయ్‌లను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించి, పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజయరమణారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగాని సారయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సబ్బని రాయమలు, అల్లం దేవేందర్, గాజనవేన సదయ్య, మేడి అశోక్, పులి ఇంద్రకరణ్‌రెడ్డి, సతీష్, బంగారు రమేష్, ముస్కు మధుకర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన బొద్దుల

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన అరికొల్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబానికి సహాయం అందించాలని స్థానిక నాయకులు కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ సహాయం అందించిన జూలపల్లి బిసి యువనాయకులు బొద్దుల లక్ష్మణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, మాజీ సర్పంచ్ సురుశెట్టి రాజేశం, గ్రామశాఖ అధ్యక్షులు అమిరిశెట్టి వెంకటేశం, లక్కాకుల శ్రీనివాస్, మల్లారపు అంజయ్య, బొద్దుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# యోగా, ధాన్యంతో ఆరోగ్యపరంగా అనేక లాభాలు

**- పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



యాంత్రిక జీవనంలో మనం అనేక రకాల ఒత్తిళ్లకు, అనారోగ్యాలకు గురవుతున్నామని, యోగా, ధాన్యంతో వీటన్నింటి నుంచి దూరమై ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ అన్నారు. సుల్తానాబాద్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో మహిళలు, యువత, వృద్ధులు, విద్యార్థినీ, విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం, శ్రేయస్సును ఆకాంక్షిస్తూ, యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ముద్రలు, ఆయుర్వేదం, ధాన్యంపై అవగాహన, ఉచిత శిక్షణ కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపి ఎడ్ల మహేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అనేక దేశాలు, ప్రభుత్వాలు యోగాకు ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు. యోగా, ధ్యానాన్ని రోజూ వారీ కార్యక్రమాల్లో భాగం చేసుకోవాలని తెలిపారు. ఒత్తిడి సమయంలో యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత కోసం చాలా ఉపయోగపడుతుందని, నిత్య జీవితంలో యోగా, ధాన్యం అలవాటు చేసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, మానవ సంబంధాల్లో వస్తున్న మార్పులు, ప్రభావాలను యోగాతో అరికట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ జగదీష్, పెద్దపల్లి సిఐ అనిల్



కుమార్, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్, పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్, జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణ, ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ, యోగా గురువులు సంపత్, ప్రభాకర్ శర్మ, యోగా శిక్షకురాలు ఆమని, పెద్దపల్లి డివిజన్ పోలీస్ సిబ్బంది, సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగోని రవి, మెంబర్స్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవి, 2500 మంది విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

# మభ్యపెట్టే సింగరేణి యాజమాన్య విధానాలను కార్మికులు ఖండించండి

**- ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మభ్య పెట్టే సింగరేణి యాజమాన్య విధానాలను కార్మికులు ఖండించాలని ఎఐటియుఇస అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సింగరేణిలో మొదటి వేజ్‌బోర్డు నుంచి 10వ వేజ్‌బోర్డు వరకు ఏరియర్స్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన తరువాతనే కోల్ ఇండియా కార్మికులకు ఇచ్చారని, కోల్ ఇండియా కార్మికులకు 2 లేదా 3 వాయిదాల్లో ఇచ్చిన సందర్భంగా ఉందని గుర్తు చేశారు. కానీ సింగరేణి కార్మికులకు ఒకేసారి ఇచ్చిన చరిత్ర ఉందని తెలిపారు. 11వ వేతన బకాయిలు మొట్టమొదటిసారిగా కోల్ ఇండియా కార్మికులకు సెప్టెంబర్ 1వ తారీఖున ఏరియర్స్ ఒకే సారి చెల్లించారని, సింగరేణి కార్మికులకు మాత్రం ఇచ్చే తేదీలను ప్రకటించకుండా రెండు వాయిదాలలో ఇస్తా మని ప్రకటిం చడం వెనుక సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఇచ్చిన పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న ధర్నాలు, నిరాహార దీక్షలను, పోరాటాలను నీరు కార్చటం కోసం మెనేజ్మెంట్ చేస్తున్న నాటకం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు రావాల్సిన ఏరియర్స్, లాభాల్లో వాటా ఒకేసారి ఇవ్వాలని, వెంటనే తేదీని ప్రకటించాలని, లేకపోతే కార్మిక పోరాటాలు కొనసాగించి, అవసరమైతే సమ్మెకు కూడా సిద్ధం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## లింగంపేటలో మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.



దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం మట్టిని సేకరించి, స్థానిక రామాలయంలో మట్టికి పూజలు నిర్వహించి, ఈ మట్టిని జిల్లా శాఖకు అందజేశారు. దేశం కోసం అసువులు బాసిన వీరులను తలచుకొని, వారి స్మారకార్థం ఇలా దేశంలోని నలుమూలల నుంచి 7,500 కలశాల్లో మట్టిని అమృత కలశ యాత్ర పేరుతో ఢిల్లీకి తీసుకు రానున్నారు. ఈ యాత్రలో భాగంగానే వివిధ ప్రాంతాల నుంచి రకరకాల మొక్కలను కూడా తీసుకెళ్తారని, మొత్తంగా 7,500 కలశాల మట్టితో, మొక్కలతో జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమృత వాటిక నిర్మిస్తారని, ఈ అమృత వాటిక ఉద్యానవనం, ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్‌కు చిహ్నంలా నిలుస్తుందని ప్రధాని మోడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్, కొక్కుల నరేష్, గంగాధర్, సాగర్, సాయి రెడ్డి, కొత్తపల్లి అశోక్, ఈగ రఘు, పొన్నాల మహేందర్ తదితరులున్నారు.

### చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చిరువ్యాపాఉలు నిర్వహించుకుంటున్న వారికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఐకెఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు గౌతంరెడ్డి ఆధ్వర్యంలో 1000 గొడుగులు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. నిర్మల్ పట్టంలో 600 వీధి వ్యాపారులకు, మండలాల్లో 400 వ్యాపారులకు పంపిణీ చేస్తున్నారు. వర్షాల వల్ల రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు గొడుగులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. లు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం

**- నిండుకుండలా చెరువులు**

చందుర్తి, ప్రభాతవార్త.





గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చందుర్తి మండలంలోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. గత 15 రోజుల క్రితం కురిసిన వర్షాలకు చెరువుల్లోకి భారీగా నీళ్లు వచ్చినప్పటికీ, మళ్లీ కురిసిన వర్షాలకు మండలంలో ప్రధాన చెరువులైన సనుగుల ఎర్ర చెరువు, పటేల్ చెరువు పూర్తి స్థాయిలో నిండి మత్తడి దూకడంతో ఆ నీళ్లు బండపల్లి ఊర చెరువులోకి రావడంతో చెరువు నుంచి మట్టడి దూకుతుంది. అలాగే కట్టలింగంపేట, రామన్నపేట తదితర గ్రామాల్లోని చెరువుల్లోకి నీళ్లు భారీగా వచ్చాయి. ఎన్గల్ గ్రామంలో కల్వర్టు వద్ద భారీగా వర్షపు నీళ్లు ప్రవహిస్తున్నాయి. వర్షాలు పత్తి పంటలకు లాభం చేకూర్చినట్లు రైతులు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



తిరుమలలోని శ్రీవారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆది వారం దర్శించుకున్నారు. కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. రామగుండం నియోజక వర్గ ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యాన్ని తనకు మరోమారు ప్రసాదించాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

## రామగుండం కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

**- టిపిసిసి అధ్యక్షునికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఐఎన్‌టియుసి కోటాలో ఈ సారి అవకాశం కల్పించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ఆదివారం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయన వెంట నాయకులు ధర్మపురి, వడ్డెపల్లి దాస్, కాంపల్లి సమ్మయ్య, బత్తుల పోషయ్య, తేజవత్ రాంబాబు, కుక్కల ఓదెలు, పానుగంటి వెంకట స్వామి, మహబూబ్, జాన్ తదితరులున్నారు.

## న్యూ మారేడుపాకలో ఉచిత మెగా వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి గని రెమేడియేషన్ మేషర్స్ కింద న్యూమారేడుపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్జీ 2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సూపర్ స్పెషాలిటీ వైద్యుల బృందం అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో వివిధ రకాల వైద్య నిపుణులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, అధికారుల సంఘం తరుపున పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఎసిఎంఓ ఏరియా ఆసుపత్రి ఆర్జీ రీజియన్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్, కార్పొరేటర్ తాళ్ల అమృత రాజయ్య, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ ఎం.నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, సెక్టార్ 3 డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఇతర అధికారులు, నాయకులు, గ్రామస్తులున్నారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం విఫలం

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*



కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం విఫలమవుతున్నారని పొద్దున



లేస్తే మంత్రిలు కుయ్ కుయ్ అనుకుంటూ తిరగడమే తప్ప అసలు ప్రజా సమస్యల పనులపై దృష్టి లేదని, చిన్న వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ మొత్తం కూడా పోర్లిపోతుంటే రోడ్లమీద నీళ్లు నిలబడుతుంటే సిరిపురం కాలనీ, రజ్వీ దగ్గర, 23వ డివిజన్ కావచ్చు, 44వ డివిజన్ కావచ్చు, కలెక్టరేట్ ఎదురుగా కావచ్చు, చిన్న వర్షానికి మొత్తం రోడ్డులన్ని నీళ్ల మయమై మోకాళ్లలోతు మూడు ఫీట్లు, నాలుగు పీట్ల లోతులో నీళ్లు నిలబడితే డ్రైనేజీ వ్యవస్థ ఏ విధంగా ఉంది, దాంటోన్ల పేరుకుపోయిన మురికి ఏదైతే ఉందో, అది బయటకు వచ్చి ఇయాల రోగాలు పాలయ్యే పరిస్థితి ఉందని, 23వ డివిజన్ మురికి నీళ్లు తెరబడినవని ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ఆవేదన తెలియజేశారు. కాబట్టి మంత్రికి కనపడట్లేదా అని చెప్పేసి ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ పక్షాన ప్రశిస్తున్నామని అన్నారు. ప్రజలారా బాగా ఆలోచించి ఈ వ్యవస్థలో మనం కట్టిన పన్నులని వీళ్లు కమిషన్ల రూపంలో దోచుకుంటూ మన డ్రైనేజీ వ్యవస్థని, రోడ్ల వ్యవస్థని మొత్తం కుప్పకూలుస్తున్న వీళ్లకి తగిన బుద్ది చెపాల్సిన సమయం ఆసన్నమైందని, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మీకెప్పుడు అండగా ఉంటుందని, కాబట్టి ప్రజలు బాగా ఆలోచించి ఏదైనా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, వి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### -సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచ కుండా కాలయాపన చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఆరోపించారు. ఆదివారం ముకుందలాల్ మిశ్రా భవన్‌లో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు జిల్లాలో 4,5 తేదీల్లో తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు, ఏడవ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయయాని, ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువకులు ఆశగా ఎదురుచూస్తున్నారని, ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమవుతున్నాయన్నారు. దేశంలో కులమత ఘర్షనలు పెరిగిపోతూ ఉన్నాయని, దేశంలో బీజేపీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫమలైందన్నారు. డిమాండ్ల సాధన కొరకు జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన ఉద్యమాల్లో జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సంపత్, ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గంగులను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రానైట్ లారీ అసోసియేషన్

### -మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థిత్వం ఖరారు కావడం పట్ల శుభాకాంక్షలు

### -వెండి లారీని బహుకరించి, మద్దతు తెలిపిన సభ్యులు

*కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:*



కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మంత్రి గంగుల కమలాకర్‌ను 4వ సారి భారీ మెజార్టీతో గెలిపించుకుని అసెంబ్లీకి పంపిస్తామని కరీంనగర్ ఏఎం ఛైర్మన్, గ్రానైట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డవేణ మధు అన్నారు. మంత్రి గంగుల గెలుపు నల్లేరుపై నడకేనని సర్వేలు చెబుతున్నాయని, భారీ మెజార్టీపై కన్నేశమన్నారు. కరీంనగర్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా, అభ్యర్థిత్వం ఖరారు కావడంతో గ్రానైట్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డవేణ మధు ఆధ్వరనంయలో అసోసియేషన్ సభ్యులు మంత్రి గంగులను మర్యాదపూర్వకంగా కలిశారు. వెండి లారీని బహుకరించి, తమ మద్దతును ప్రకటించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, మిమ్మల్ని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, శివ, ముత్తు, రాంగోపాల్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డికి మద్దతుగా అసమ్మతి నాయకుల ఆత్మీయ సమ్మేళనం

### - టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలి

*మంథని - ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం టికెట్ విషయంలో పునరాలోచన చేయాలని నియోజకవర్గంలో ప్రజల మన్ననలను అందుకుంటున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డికి టికెట్ కేటాయించే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని నారాయణరెడ్డికి మద్దతుగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కార్యకర్తలు తీర్మాణం చేశారు. ఆదివారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన చల్లా నారాయణరెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి నియోజకవర్గంలోని 9మండలాల నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా చల్లా నారాయణరెడ్డి మాట్లాడుతూ తనకోసం వేలాది మంది కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చినందుకు ఆయన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి కెసిఆర్ మంథని నియోజకవర్గంలో మరోసారి సర్వేలు చేయించి అభ్యర్థిని మార్చాలన్నారు. తనకు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని ఎన్నికల్లో ఓటమి ఎరుగని నాయకునిగా పేరు ఉందన్నారు. మంథని నియోజజకవర్గానికి ఎమ్మెల్యేగా చేసిన శ్రీదర్‌బాబు, పుట్ట మధు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ది చేయలేదని తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుత బిఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థిపైన నియోజకవర్గంలోని ప్రజల్లో వ్యతిరేకత ఉందని హత్యారాజకీయాలను ప్రోత్సహించే వ్యక్తిపైన ప్రజల్లో వ్యతిరేకత ఉందని మదుతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా నష్టం జరుగుతుందన్నారు. తన గన్‌మెన్‌ను తొలగించి తననను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆ అత్మీయ సమావేశానికి ఊహించిన దానికన్నా ఎక్కువగా కార్యకర్తలు తరలిరావటం పట్ల నారాయణరెడ్డి శబిరంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు జగన్‌మోహన్‌రావు, దుర్గం మల్లయ్య, రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, సర్పంచ్‌లు బక్కారావు, నర్సింగరావు, రమేష్, పెద్దపల్లి జిల్లా గ్రందాలయం డైరక్టర్ గుడిసె గట్టయ్యతో పాటు వివిధ మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరికలు పార్టీ కండువా కప్పిన జడ్పీ చైర్మన్

*మంథని - ప్రభాతవార్త*



మంథని మండలంలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు రాజగృహాలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మండలంలోని లక్కేపూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మంథని పట్టణానికి చెందిన మంథని సురేష్, మంథని రమేష్, ప్రదీప్, రాజు,రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సుందిల్ల శంకర్, అవునూరి లింగమూర్తి, కాటారం మండలం చింతకానికి చెందిన ముక్కెర పూర్ణచందర్, దుబాసి వెంకన్నతో పాటు వారి అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీద్వారనే అందరికి న్యాయం జరుగుతుందని అ దేవిధంగా అబివృద్ది సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వంలో నే జరుగుతాయన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలందరిని కంటికి రెప్పలాగా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు

### - శ్రావణంలో వచ్చిన సంకష్టహార చతుర్థి

*మంథని - ప్రభాతవార్త*

అత్యంత పవిత్రమైన మాసాల్లో శ్రావణమాసం ఈ మాసంలో వచ్చిన సంకష్టహార చతుర్థిని పురసకరించుకుని ఆదివారం భక్తులు పట్టణంలోని గణపతి దేవాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకష్టహర చతుర్థి దీక్ష తీసుకున్నవారికి విఘ్నలు తొలిగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ సంకష్టహార చతుర్థిరోజున గణపతికి ఇష్టమైన ఉండ్రాళ్లు నైవేద్యంగా పెట్టి గరకతో వినాయకున్ని పూజిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని నమ్ముతారు. శ్రావణ మాసం సందర్భంగా తమ్మచెరువుకట్ట వీధిలోని గణపతి దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలు నిర్వహించారు. పట్టణం నుండే కాకుండా చుట్టపక్కల గ్రామాల నుండి అనేక మంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని ఆలయ పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము ప్రత్యేకంగా అలంకరించారు.

## సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో గులాబీ జెండా ఎగరాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రానున్న అసెంబ్లీ ఎన్నికలోల సింగరేణి ప్రాంతాల్లో గులాబీ జెండా ఎగరాలని, ఆ ప్రాంతాల్లో ఉన్న అన్ని ఎమ్మెల్యే స్థానాలను గెలిపించి, సిఎం కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థకు చెందిన పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం నాడు హైదరాబాద్‌లో కల్వకుంట్ల కవితను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటీకరించే పరిస్థితి నుంచి సిఎం కెసిఆర్ తప్పించారని తెలిపారు. ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించి ఆ సంస్థను కాపాడారని చెప్పారు. ఆర్టీసీ సంస్థను కూడా ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని తేల్చి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సనమస్యలను రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాక ముందు వారసత్వ ఉద్యోగాల అంశం తీవ్రమైన సమస్యగా ఉండేదని, అప్పట్లో కేవలం 4వేల ఉద్యోగాలు మాత్రమే ఇస్తే తెలంగాణ ఏర్పడిన తరువాత 20వేల ఉద్యోగాలు కల్పించారని స్పష్టం చేశారు. కేవలం మానవతా ధృక్పథంతో ఆలోచించి సిఎం కెసిఆర్ వారసత్వ ఉద్యోగాలను కల్పించారని చెప్పారు. అదే రకంగా సింగరేణి సంస్థలోని పాఠశాలలు టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. తాను కూడా చొరవ తీసుకొని సిఎం కెసిఆర్‌తో చర్చిస్తానని అన్నారు. అవసరమైతే కార్మిక నాయకులతో సిఎంతో సమావేశం ఏర్పాటు చేయించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, రామగుండం కార్పొరేషన్ తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ తదితరులున్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన తోట రాజు

**- తనుగుల గ్రామ వాసికి దక్కిన అరుదైన గౌరవం**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

విద్యారంగంలో ఉత్తమ బోధన చేస్తున్న కృషిని గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రకటించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన తోట రాజు ఎంపికయ్యారు. ప్రస్తుతం వీరు ఓదెల మండలం ప్రాథమిక పాఠశాల కొలనూర్ లో విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 5న రవీంద్రభారతిలో అవార్డు తీసుకొనున్నారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య పెంపు, 9 లక్షల రూపాయల విరాళాలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుతం గ్రామ సర్పంచ్, ఎంపిటిసి వార్డు సభ్యుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలకే వెళ్తున్నారు. తోట రాజు గత ఐదు సంవత్సరాలుగా కొలనూర్ పాఠశాలలలో పని చేస్తూ, పాఠశాల అభివృద్ధికి స్వయంగా తోటి ఉపాధ్యా యులతో కలిసి విరాళం ఇచ్చేవారు. పూర్వ విద్యార్థులతో కూడిన వేదికలో పాఠశాల అవసరాలు, స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుపుతూ, అందరి సహకారంతో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారు. తన పిల్లల పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు విరాళం ఇస్తూ దాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు పుట్టినరోజుల్లో పాఠశాలకు విరాళం ఇచ్చే సాంప్రదాయం నెలకొనేల చేశారు. విద్యార్థులు చదువుతో పాటు



ఆటల్లో కూడా రాష్ట్ర స్థాయిల్లో రాణిస్తున్నారు. ప్రతి సంవత్సరం గురుకులాలకు ఎంపికవుతున్నారు. ఈ సందర్భంగా పలువురు తనుగుల గ్రామస్థులు మాట్లాడుతూ..... పలువురు తనుగుల గ్రామస్థులు తోట రాజు పాఠశాలకు చేస్తున్న సేవలకు రాష్ట్ర ప్రభుత్వం సరిఅయిన గుర్తింపు ఇచ్చిందని, వీరిని ఆదర్శంగా తీసుకుని తనుగుల గ్రామంలోని విద్యార్థులు ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనుగుల గ్రామ ప్రజలు, విద్యావంతులు, ప్రజా ప్రతినిధులు, తోటి మిత్రులు తోట రాజుని అభినందించారు.

# పద్మశాలి శంఖారావానికి భారీగా తరలివెళ్ళిన పద్మశాలీలు

**-అధికార పార్టీ మెడలు వంచి పద్మశాలీల హక్కులను సాధించుకుంటాం**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటా**

**- జమ్మికుంట మాజీ జడ్పిటిసి అరకాల వీరేశలింగం**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

అధికార పార్టీ మెడలు వంచి పద్మశాలీల హక్కులను సాధించుకుంటామని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి పరకాల వీరేశలింగం అన్నారు. పద్మశాలి రాజ్యాధికార సాధన కోసం నేడు ఆదివారం హైదరాబాద్ కొండా లక్ష్మణ్ బాపూజీ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పద్మశాలి రాజకీయ శంఖారావం పద్మశాలి ఆత్మగౌరవ సభకు జమ్మికుంట మాజీ జడ్పిటిసి పరకాల వీరేశలింగం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి వీరేశలింగం మాట్లాడుతూ..... హుజురాబాద్ ఎన్నికల బరిలో పద్మశాలీల తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని ఆయన అన్నారు. జనాభాలో పద్మశాలీలు 12 శాతం ఉన్నారని పద్మశాలీల జనాభా ప్రాతిపదికన పద్మశాలీలకు 18 నుండి 20 ఎమ్మెల్యే సీట్లు కేటాయించవలసి ఉంటుందని ఆయన అన్నారు. పద్మశాలీలకు వచ్చే రాజకీయ వాటా కోసం ప్రభుత్వంతో పోరాడి సాధించుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏ పార్టీ తరపున పార్టీ టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయిన పద్మశాలీల తరపున స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో ఉంటానని ఆయన తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన పద్మశాలీలల బ్రతుకులు మారలేదని పద్మశాలీల బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన బ్రతుకులు మారాలంటే పద్మశాలీ బాగోగుల గురించి వారి భవిష్యత్తు గురించి పాటుపడే



నాయకుడు రావాలంటే పద్మశాలి నాయకుడు చట్టసభల్లో ఉండాలని అన్నారు. బట్టలు నేసిన చేతులతోనే మన బ్రతుకు చిత్రం మార్చుకుందామని కండేలు చుట్టిన చేతులతోనే మన రాజకీయాలను శాసిద్దామని రాట్నం వడికిన చేతులతోనే రాజ్యాధికారంలో భాగమవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు సిరిమల్లే జయేందర్, వేముల రమేష్, దింగిగాల మల్లయ్య, ఉడుత రమేష్, గాజంగి వీరన్న, శ్రీధర్, వైకుంఠం పద్మశాలి కుల బాంధవులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ సందర్భంగా అప్రమత్తంగా ఉండండి

**- మత్స్యకారులకు ఫెడరేషన్ చైర్మన్ పిట్ట రవీందర్ సూచన**

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గడిచిన 8 సంవత్సరాలుగా అమలు జరుగుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం విజయవంతంగా అమలు జరగడంలో ప్రాథమిక మత్స్య సహాకార సంఘాల బాధ్యత ఎంతో ఉందని తెలంగాణ రాష్ట్ర మత్స్య సహాకార సంఘాల సమాఖ్య చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. ఆదివారం ఉదయం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో తనను కలిసిన మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... చెరువుల్లో చేప పిల్లలను వదిలే సమయంలో స్థానిక మత్స్యకారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, చేపల సైజులు, సంఖ్య, నాణ్యత విషయంలో రాజీ పడకుండా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా చేపపిల్లల సరఫరా లేని పక్షంలో వాటిని తిరస్కరించే అధికారం స్థానిక మత్స్యసహాకార సంఘాలకు ఉంటుందని ఆయన తెలిపారు. సిఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి, మత్స్యరంగం అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చెరువుల దురాక్రమణ వల్ల మత్స్యకారులు తమ ఉపాధీని కోల్పోతున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులు ఫెడరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై అధికారులతో చర్చించి పరిష్కారాన్ని చూపిస్తా మని ఫెడరేషన్ చైర్మన్ వారికి హామీ ఇచ్చారు. కాకతీయ ప్రధాన కాలువలో చేపలను పెంచేటువంటి అవకాశాలను పరిశీలిస్తున్నామని, లోయర్ మానేరు డ్యాం నుంచి హుజురాబాద్ వరకు విస్తరించి ఉన్న కాకతీయ ప్రధాన కాలువలో ప్రయోగాత్మకంగా చేపలు పెంచే ప్రక్రియను శ్రీకారం చూడతామని శ్రీ పిట్టల రవీందర్ ఈ సందర్భంగా తెలిపారు.



ఈ అవకాశాన్ని స్థానిక మత్స్య సహాకార సంఘాలు, వాటిలోని సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనకయ్య, ఇందుర్తి మత్స్య సహాకార సంఘం చైర్మన్ మహేందర్, సంఘం నాయకులు కీసర సంపత్, తాట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ దొంగల రాములు, సీనియర్ పాత్రికేయుడు కొరిమి వెంకటస్వామి, తాడికల్ మత్స్య సహాకార సంఘం అధ్యక్షులు మల్లయ్య, సహాకారం సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదుకు 70 దరఖాస్తులు

**వీణవంక, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరు నమోదు చేసుకోవడానికి శని, ఆదివారాలను ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టగా ఆది వారం కొత్త ఓటర్ నమోదుతో పాటు సవరణలకు 70 దరఖాస్తులు వచ్చినట్లు మండల తహశీల్దార్ తిరుమల రావు తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన సర్దన ప్రశాంత్, కోరపల్లి గ్రామానికి చెందిన మేకల తిరుపతి కుమారుని వివాహానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## ముత్యంపేటలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం ముత్యంపేట లో నూతనంగా వరద కాలువ సమీపంలో ఆదివారం గంగమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ మూర్తులతో గ్రామంలో ఊరేగింపుతో వచ్చి ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. అంతేకాకుండా స్థానిక హనుమాన్ ఆలయంలో నూతనంగా శివలింగం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, వేద పండితులు సంతోష్ శర్మ, ప్రణీత్ శర్మ, ఉమామహేశ్వర శర్మ, స్థానికులు బాలే వంశీ, సంత మోహన్ రెడ్డి, పైడిపల్లి రామారావు, రామచంద్ర రెడ్డి, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కాటిపల్లి సామిరెడ్డి, గ్రామ సమన్వయ సంఘం సభ్యులు, వేద కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లాల పల్లె ఫంక్షన్ హాల్‌లో వైశ్యుల శ్రావణ సందడి

**ఎలిగేడు, ప్రభాత వార్త:**

ఎలిగేడు మండలం లాల పల్లెలోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం వైశ్య కుటుంబాలు, గ్రామస్థుల శ్రావణ సండే కావడంతో పిక్నిక్ రావడంతో దేవాలయ పరిసరాల్లో సందడి నెలకొంది. ఎల్లంకి భూమయ్య సుశీలల జ్ఞాపకార్థం వారి కుమారులు ఎల్లంకి ఆనందం సత్యనారాయణ లు 10 లక్షలు వెచ్చించి ఫంక్షన్ హాల్ నిర్మించారు. శ్రావణ సండే సుల్తానాబాద్ వైశ్య కుటుంబాలతో వన భోజనాలు ఏర్పాటు చేసుకుని సంతోషంగా గడిపారు. ఫంక్షన్ హాల్ నిర్మించడం వల్ల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయానికి నూతన శోభ వచ్చిందని దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, పెద్ది రాజేశం, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డిలతో పాటు సుల్తానాబాద్ వైశ్య కుటుంబాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావుకు ఘనస్వాగతం

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కోసం అనునిత్యం పోరాడుతూనే ఉంటానని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు అన్నారు. ఈనెల 27న ఖమ్మంలో రైతు గోస.. బీజేపి భరోసా సభలో హుజురా బాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో తెలంగాణ మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు భారతీయ జనతా పార్టీలో చేరి మొదటిసారిగా సిర్పూర్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మాలీ సంఘం నాయకులు ఆయనకు స్థానిక చెక్‌పోస్టు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలలు, శాలువాతో సన్మానించాకె, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలేల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు మాట్లాడుతూ మాలీ సంఘం నాయకులు, మాలీ కులస్థులను ఏకం చేస్తూ మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కోసం



అనునిత్యం పోరాడుతూనే ఉంటానని, ఎస్టీ హోదా కేంద్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీజేపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన మాలీకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఇటీవల చేరికల చైర్మన్ , హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వ ర్యంలో అమిత్ షా సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన ఆరెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని బీజేపి పార్టీ కార్యాలయం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీజేపి పార్టీలో చేరిన ఆరెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావుకి స్వాగతం పలికి రానున్న రోజుల్లో నాయకులను , కార్యకర్తలను భారీ ఎత్తున పార్టీలో చేర్చి పార్టీ బలోపేతానికి



కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు ముత్తు అశోక్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, కాగజ్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి మందాడే సుధాకర్, మాలీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మెను జయప్రదంచేయండి

**...ఏఐటియుసి**

దేవరకొండ,3సెప్టెంబర్,ప్రభాతవార్త:


అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం దేవరకొండలోని పల్లా పర్వతరెడ్డి భవన్‌లో అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామిలు హాజరై మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభించి 70సంవత్సరాలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలోని సమస్యలు పరిష్కారం చేయడంలేదని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు,హెల్త్‌కార్డులు ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కార్మికసంఘాల ఆధ్వర్యంలో సమ్మెలోకి వెళుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో




అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమతమ్మ,జిల్లా అధ్యక్షు రాలు వనం రాధిక,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ శాంతకుమారి, ఏఐటి యుసి మండల కార్యదర్శి అలమొని మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు శోభ, సుజిత, అనురాధ, నిర్మల, యాదమ్మ, స్వరాజ్యం,రామ సరిత,పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన నేతాజీ యువజన సంఘం పాలకవర్గం

చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని నేతాజీ యువజన సంఘం అధ్యక్షునిగా దేవ శ్యామ్ సుందర్ ఆదివారం పదవీ బాద్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా ముదిగొండ మహేష్, రాచర్ల ఈశ్వర్, ఎండబెట్ల మహేష్, డి.రాజు, ఎల్లంకి దిలీప్‌చారి, కంచర్ల మధుసూదన్, కలగోని వెంకటేశం, ఈడ్దుల నరేష్, బాతరాజు శివరామకృష్ణలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్ యువజన సంఘానికి జిమ్ సెట్‌ను విరాళంగా మంజూరు చేసి అందజేయగా, వారి కుమారులు పబ్బు క్షీరాజ్ సాయి, పబ్బు అనురాగ్‌గౌడ్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు, సీనియర్ సభ్యులు, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురౌతున్న ప్రభుత్వ కుంటను రక్షించాలి : అతహార్

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని ప్రభుత్వ భూమిని అక్రమణదారుల నుంచి రక్షించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొండమడుగులోని సర్వే నెం. 278లో సుమారు 7 ఎకరాల్లో ఉన్న సవుట కుంటలో ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టి పోసి పూడ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా పక్కన ఉన్న వారి వెంచర్‌లో సుమారు 9 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసి ప్లాట్లు చేశారని ఆరోపించారు. ఈ భూఆక్రమణలో అధికార పార్టీకి సంబంధించిన ఓ ప్రజా ప్రతినిధి ఉండటం బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించకుంటే గ్రామస్తులతో కలిసి భారీ ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం

**- ఎమ్మెల్యే నోముల భగత్**

హాలియా, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:



సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీకి చెందిన కిన్నెర లక్ష్మమ్మ కుమారుడు కిన్నెర వేదవ్ అనారోగ్యం కారణంతో అసుపత్రిలో చికిత్స చేయించుకొని సీఎం అర్‌ఎఫ్ కోసం ఎమ్మెల్యే నోముల భగత్ క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసు కున్నాడు. అదివారం అయనకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్షా 50 వేల సీఎంఅర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా బోనాలు

అనంతగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మండల ంలోని వాయిలసింగారంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించి ముత్యాలమ్మ గుడికి చేరుకుని బోనాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా ప ండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. బోనాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని వేడుకల్లో పాల్గొని ఆనందోతా ్సహాలతో జరుపుకున్నారు. ఇళ్ల ముందు అలికి ముగ్గులు వేసి వాకిళ్లను ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ దేవతను వేడుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు.

## గౌడ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రహీంఖాన ్గూడెం గ్రామంలో అసంపూర్తిగా మిగిలియున్న గౌడ సంఘం భవనాన్ని పూర్తి చేయాలని గౌడ సంఘం ప్రతినిధులు సర్పంచు మంచాల రవికుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సిడిఎఫ్ నిధుల నుంచి నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ఉ రాపాక జంగయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల రామారావుగౌడ్, మాజీ సర్పంచు గన్నెబోయిన సత్యనారాయణగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల వెంకటేశం, కో-ఆప్షన్ సభ్యులు ఆల్వాల దుర్గయ్య, మాజీ జిల్లా విజిలెన్స్ సభ్యులు మంచాల నరహరి, పంజాల భుజంగరావు, మునుకుంట్ల సత్యనారాయణ, మక్తాల శ్రీశైలం, పంజాల శంకర్, గన్నెబోయిన బాలరాజు, పంజాల నవీన్, పంజాల ముత్యాలు, మునుకుంట్ల రమేష్, దుబ్బాక సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపిక

- బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యం
- ముఖ్యమంత్రికి పోస్టుకార్డు ద్వారా లబ్ధిదారుల వినతి
- తక్షణమే బిల్లులు చెల్లించాలి
- ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో 2020 సంవత్సరంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టుటలో గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి జనవరి 26న ఉత్తమ గ్రామ పంచాయితీగా అధికారులు ప్రభుత్వం అవార్డును అంద జేశారు. గ్రామంలో 400కు పైగా నివాస గృహాల్లో ఇంకుడుగుంతలు నిర్మించుకుని ఆ గ్రామస్తులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. 400 మంది ఇంకుడు గుంతలు నిర్మించుకోగా వారిలో 270 మందికి మాత్రమే ఇంకుడు గుంతలకు సంబంధించిన బిల్లు లను చెల్లించారు. మిగిలిన వారికి బిల్లులు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల పరిషత్ సమావేశాల్లో స్థానిక ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి, ఉపాధి హామీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పెడచెవిన పెట్టారని ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్కు స్థానిక ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్కుమార్కు విన్నవించిన ఇంకుడు గుంతల బిల్లులు నేటివరకు చెల్లింపులు జరగలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు విసుగుచేందిన ఇంకుడు గుంతలు నిర్మించుకుని బిల్లులు రానివారు ఆదివారం పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్కుమార్, స్థానిక శాసన సభ్యులు సుంకె రవిశంకర్లకు వారు పోస్టుకార్డులు రాసారు. తక్షణమే తమకు బిల్లులు చెల్లించాలని వారు పోస్టుకార్డులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నిర్మించుకుని మూడు సంవత్సరాలు గడిచిన బిల్లులు చెల్లించకుండా ఉపాధి హామీ అధికారులు వేదింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్న గ్రామం పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికారుల నిర్వహకం వల్ల ప్రజలకు వ్యవస్థ మీద విశ్వాసం కోల్పోయే అవకాశం ఉందని అధికారులు ఇప్పటికైనా తమ పంతాను మార్చుకుని బిల్లుల చెల్లింపును చేపట్టాలని అన్నారు. వారంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారేనని అన్నారు. బిల్లులు చెల్లించకుంటే తమ గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. పోస్టుకార్డు ఉద్యమంలో మానుపాటి పోచమ్మ, లచ్చమ్మ, లక్ష్మి, బుచ్చమ్మ, ఉడుత లక్ష్మి, యంసాని లత, గజ్జల రాయమల్లు, బాలవ్వ, లక్ష్మి, కల్లెం ఇందిర, పులి స్వప్న, కల్లెం దేవేంద్ర, కొమ్మల లక్ష్మి, సిరవేణి కనుకయ్య, ఎలిగేటి రాజేశ్వరి, మ్యాకల రాయమల్లవ్వ పాల్గొన్నారు.

## పద్మశాలి శంఖరావంకు తరలిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త:



హైద్రాబాద్లో నిర్వహించే పద్మశాలి శంఖరావం కు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పద్మశాలి కులబంధవులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్నం మునిందర్, మండల గౌరవ అధ్యక్షులు గ్యాజంగి రాములు, మండల ఉపాధ్యక్షులు సామల శ్రీనివాస్, సిరిపురం మల్లేశం, మండల కార్యదర్శి గ్యాజంగి మల్లేశం, మండల కోశాధికారి ఎలిగేటి మల్లేశం, నాయకులు దండె క్రిష్ణ, పొరండ్ల శ్రీనివాస్, పోలు రవి, మచ్చ శ్రీనివాస్, దూస రవి, చంద్రమౌళి, చిందం మల్లేశం, సుంకనపల్లి రాజేశం, ఎలిగేటి అంజయ్య, బుచ్చయ్య, మురళి మోహన్ ,ఉడుత నర్సయ్య, అలిశెట్టి కనుకయ్య, పలువురు పద్మశాలి సంఘం నాయకులు తరలివెళ్లినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మి మల్లయ్య కుమార్తె హంసిత అనిల్ రెడ్డి ల వివాహం జరిగింది. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వివాహ కార్యక్రమానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్ పర్సన్ పొనగంటి శారద, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి సారంగం, పొనగంటి రాము, మద్ది లావణ్య, పొనగంటి శ్రీలత, ఇతర నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వశక్తి సంఘ భవనానికి భూమి పూజ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ పక్కన మహిళా స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ మేరకు భవన నిర్మాణానికి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ 7.60 లక్షల నిధులను కేటాయించగా మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, ఎడిఎంసి మానస, సమైఖ్య సంఘాల మహిళలు, ఒబిలు, ఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే సతీష్ కుమార్కు యాదవుల ఆత్మీయ సన్మానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలోని యాదవ కులస్థులు హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్కుమార్ నివాసమైన సింగపూర్లో ఆదివారం రోజున కలిసి ఆత్మీయ సన్మానం చేసి యాదవుల పద్ధతిలో ఎమ్మెల్యేకు గొంగళి కప్పి సన్మానించారు. చిగురుమామిడిలో నూతనంగా యాదవ కుల సంఘ కమిటీ ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, తమ జీవనోపాధి అయిన గొర్రెల పంపిణీ ప్రభుత్వ పథకాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని యూనిట్లు తొందరగా మంజూరు చేయించడంలో కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు యాదవులు కృతజ్ఞతలు తెలిపారు. మీరు త్వరగా డీడీలు కట్టండి, నేను అవసరమైతే కలెక్టర్తో మాట్లాడి త్వరగా వచ్చేలా గ్రౌండింగ్ చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు యాదవ సంఘ అధ్యక్షుడు ముక్కెర సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముక్కెర మల్లేశం, ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య, డైరెక్టర్లు చౌదరి మనోజ్కుమార్, పోతరవేని అనిల్, కాశబోయిన రాజు, ముక్కెర మహేశ్వరి, చౌదరి లావణ్యతో బాటు యదవ కులస్థులు ముప్పై మంది వరకు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

-గంగాధర ఎస్సై పుల్లా అబిలాష్

గంగాధర ప్రభాతవార్త:



ఈనెల 1 నుండి నిర్వహించే నేషనల్ మెగా లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఎస్సై పుల్లా అబిలాష్ అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 9 వరకు నెషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించు కునేం దుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి. ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతికారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కారించుకోవాలని సూచించారు. స్నేహాబావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా కోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆదార్కార్డులని తీసుకుని గంగాధర పోలీస్స్టేషన్కు రావాల్సిందిగా కోరారు.

## అనాధ పిల్లలకు భరోసాగా నిలిచిన బోయినిపల్లి

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోపాల్రావుపేట గ్రామంలోని అనాధ పిల్లలకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్కుమార్ భరోసాగా నిలిచి ఆ కుటుంబానికి నేనున్నానని చేయూతనందించారు. ఈ మేరకు గోపాల్రావుపేట గ్రామానికి చెందిన అలువాల తార అనారోగ్యంతో మరణించగా వారి ఇద్దరి పిల్లలు దీపిక, దనశ్రీ అనాధలుగా మారారు. విషయం తెలిసిన బోయినిపల్లి వినోద్కుమార్ ఆ కుటుంబాన్ని అక్కున చేర్చుకోవాలనే ఆలోచనతో వారిని ఆదుకోవాలని కరీంనగర్ 44వ డివిజన్ కార్పోరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్లను ఆదేశించగా పదివేల నగదుతోపాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. భవిష్యత్తులో వారి ఉన్నత చదువులకోసం పూర్తి బాధ్యత తీసుకుంటానని బోయినిపల్లి వినోద్కుమార్ ఇచ్చినట్లు మెండి చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ క్లబ్ ఉపాధ్యాక్షులు గొర్రె వాసు, గొర్రె సాయి, యువజన సంఘాల జాతీయ అవార్డుగ్రహీత అలువాల విష్ణు పాల్గొన్నారు.

## బాసర ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ముధోల్, ప్రభాతవార్త :

బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి సూరేపల్లి నంద కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం, ఆశీస్సులు అందజేశారు.

## జిల్లా యాదవ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన మిరాల భాస్కర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త :
సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా యాదవ సంఘం కార్యాలయాన్ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉండి, సమస్యల పరిష్కారానికి కుల బాంధవులు జిల్లా కార్యాలయాన్ని వేదిక చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని పేర్కొన్నారు. జిల్లా కార్యాలయ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో భూమిపూజ కార్యక్రమం ఉంటుం దని వెల్లడించారు. జిల్లా కార్యాలయానికి స్థలాన్ని, నిధులను కేటాయించిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతగా త్వరలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇట్టి సభను యాదవులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్, రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేశం యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగ్గని



మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్, జిల్లా నాయకులు గోద యాదగిరి యాదవ్, తోట్ల రాములు యాదవ్, బొబ్బల మల్లేశం యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, జడల శ్రీనివాస్ యాదవ్, పెద్దూరు ప్యాక్స్ చైర్మన్ కిషన్, తంగళపల్లి మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, నాయకులు బండి దేవేందర్ యాదవ్, నవీన్, చంద్రం, శ్రీనివాస్, ప్రశాంత్, వేణు, లచ్చయ్య, కొమురయ్య, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :
రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన ముదిరాజ్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్‌కు ఓటువేయాలన్నారు. బీసీ బహుజన బిడ్డనైనా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్‌కు ఓటువేసే ప్రజలను చైతన్యపరిచి ముంపు గ్రామాల కు న్యాయం జరిగే విధంగా ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకుండా ఇప్పటికి సమస్యలు తీర్చలేక ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటి కింద ఐదు లక్షలు మరియు ప్రతి ఒక్కరికి ఉపాధి



అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు బోనాల రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఇర్నాల గణేష్, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు కుర్మ రవి, వంగాల శరత్, వంగ పర్శరాములు, కత్తి కనకయ్య, ఎర్రం ఆగయ్య, బొమ్మల ఎల్లయ్య, ఎంబేరి దేవరాజ్, బొమ్మ తిరుపతి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరికలు

... గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో ఆదివారం సిర్పూర్ మండలం పారిగాం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలు చేరారు. గొర్లపల్లి విఠల్, మన్నెంపల్లి విలాస్, బెడికల శంకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) మండల కోఆప్షన్ మెంబర్ కిజర్, చునార్కర్ ఉమాజీ, ఇప్పత్, బొర్కుట్ తులసిరాం, ముడిమడుగుల పెంటయ్య, హాజీం ఖాన్, బిబ్బెర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా భారీ వర్షాలు

జైనూర్ ,ప్రభాతవార్త :
జైనూర్ మండలంలో గత రెండు రోజులు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో పలుచోట్ల చెట్లు నేలమట్టమయ్యాయి. గత కొద్ది రోజులుగా వర్షాలు లేక రైతులు తమ పంటలకు నష్టం కలుగుతుందని ఆందోళన చెందుతున్న తరుణంలో వరుణుడు కరుణించి వర్షాలు కురవడంతో రైతుల్లో ఊరటం ఇస్తున్నాయి. చాలా రోజుల నుండి వర్షాలు లేక పంటలకు నష్టం జరిగే పరిస్థితులు ఉండగా వర్షాలు కురవడం వల్ల పంటలకు అనుకూలంగా అయిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురవడం వల్ల రైతులు ఊరట చెందుతున్నారు.

## కాగజ్‌నగర్ నుండి ప్రతీ పది నిమిషాలకు ఒక బస్సు బయలుదేరుతుంది

... ఆసిఫాబాద్ డిపో మేనేజర్ శ్రీధర్

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ నుండి ప్రతీ పది నిమిషాలకు ఒక బస్సు మంచిర్యాలకు బయలుతుంది. మరియు ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రతీ బస్సు వయా కాగజ్‌నగర్ మీదుగా హైదరాబాద్ వెళ్తుందని ఆసిఫాబాద్ డిపో మేనేజర్ శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో రైల్వే లైను పనుల నేపథ్యంలో పలు ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారు. దీంతో ప్రయాణికుల అవసరం నిమిత్తం బెల్లంపల్లి మరియు మంచిర్యాల రైల్వే స్టేషన్ చేరుకోవడానికి కాగజ్‌నగర్ నుండి ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు మంచిర్యాలకు బయల్దేరుతుందని మరియు ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రతి బస్సు వయా కాగజ్‌నగర్ మీదుగా హైదరాబాద్ వెళ్తుందని వారు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కోనేరు వీరాభిమాని

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం గ్రామానికి చెందిన కోనేరు వీరాభిమాని బైరగోని రాజు ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానంలోని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించు కున్నాడు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ ప్రకటించడంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోనేరు కోనప్ప ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో



ఘనవిజయం సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు బైరగోని రాజు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటానని తిరుమల తిరుపతి దేవస్థాన ఆవరణలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫ్లెక్సీతో వీరాభిమానిచాటుకున్నాడు.

# వేములవాడ వార్త

## మార్కండేయ దేవాలయంలో గీతా పారాయణం...

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల గీత ప్రచార సమితిచే మండల కేంద్రంలో శివభక్త మార్కండేయ దేవాలయంలో గీతా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా ప్రచార సమితి అధ్యక్షులు కోడం నారాయణ మాట్లాడుతూ భగవద్గీత విశ్వవ్యాప్తమైనదని, ఏ ఒక్క కులానికి, మతానికి చెందినది కాదని అన్నారు. భగవద్గీతను పారాయణం చేయడం వలన మానవులు పునీతులు అవుతారని అన్నారు. అతి పవిత్రమైన, పురాతన మైన గ్రంథమని రోజుకు ఒక్క శ్లోకమైనా పఠించి, అందులోని నీతిని గ్రహించాలని అన్నారు. జీవితాన్ని ఆదర్శ ప్రాయంగా మార్చుకోవాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ దైవ కార్యక్రమంలో రామాలయ మిత్ర కమిటీ అధ్యక్షులు బండి తిరుపతి, పద్మశాలీ సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం, ఎంపిపి పడిగెల మానస రాజు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబింకార్ రాజన్న, మచ్చ శ్రీనివాస్, సామల రమేష్, గనగోని శ్రీనివాస్, మోర రవీందర్, తెంబరవేని రాము, శ్యాం, శ్రీనివాస్, దోర్నాల జయరాంరెడ్డి, గీతా ప్రచార సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి వారిని దర్శించుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :
ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాలని, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ అలీ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్‌చేశారు. స్టూడెంట్ రేషియో కాకుండా సబ్జెక్టుల రేషియో ప్రకారం ఖాళీలను బర్తీ చేయాలని, మెగా డీఎస్సీలో ప్రమోషన్ల ఖాళీలను చూపించాలని పలు డిమాండ్లతో ఈ నెల 4న సోమవారం ఉదయం 11.30 గంటలకు అంబేద్కర్ చౌక్ వద్ద పెద్ద ఎత్తున దర్నా కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎసిస విద్యార్థులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు వెంపటి విద్యార్థుల ఎంపిక

తుంగతుర్తి 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు హకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు వెంకటనర్సమ్మ తెలిపారు. 4వ తరగతికి ఆరుగురు విద్యార్థులు, 5వ తరగతికి ఏడుగురు విద్యార్థులు మొత్తం 13 మంది విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ (క్రీడా పాఠశాల) ఫలితాలలో సీటు సాధించడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఇద్దరు విద్యార్థులు, ఈ విద్యా సంవత్సరం 13 మంది విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. తమ పాఠశాల కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. క్రీడా పాఠశాలకు తమ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల అధ్యాపక సిబ్బంది శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి,



రవిందర్, ఆంజనేయులు, లక్ష్మినారాయణ, రమాదేవి, మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికులకు కొండంత అండగా గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి 03 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ కార్మికులకు కొండంత అండగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ నిలుస్తున్నారని బిఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడ్‌వర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గోరంట్ల ఉప్పమ్మ అనే భవన నిర్మాణ కార్మికురాలు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి 3 లక్షల రూపాయలను అతి త్వరలో ఎమ్మెల్యే సహకారంతో కుటుంబ సభ్యులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణ గురైన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత శాసన సభ్యుడికి దక్కిందన్నారు. నియోజకవర్గ కార్మిక సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ కెవి గ్రామ నూతన కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన గ్రామ కార్మిక విభాగం



అధ్యక్షునిగా గుడిపాటి సైదులు, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల వెంకన్న, కార్యదర్శిగా పాక వెంకన్న ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపిటిసి మట్టపల్లి కవిత, ఉప సర్పంచ్ పరమేష్, గ్రామశాఖ అధ్యక్షులు రాములు, యాకుబ్, బిఆర్ఎస్‌కెవి మండల ఉపాధ్యక్షులు సోమేష్, మహేష్, వీరన్న, కుమార్, జలేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం

శాలిగౌరారం 03 ప్రభాతవార్త

విద్యా రంగంలో బోధనా రంగంలో విశిష్ట సేవలందించిన వారికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని పుడమి సాహితి వేదిక (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) వారు ప్రతి సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేస్తారు. ఆదివారం రోజు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌వికార్ గార్డెన్‌లో 2023 సంవత్సరానికి గాను పలువురు ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేశారు. దీనిలో భాగంగా నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నల్లగొండ రమేష్ పుడమి సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ




పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నల్లగొండ రమేష్ అన్నారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

తుంగతుర్తి 03 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మండలస్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ (పాఠశాలల) క్రీడా పోటీలు గత రెండు రోజుల నుండి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలలో గెలుపోటములు సహజమని దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో బాలురు మరియు బాలికలు జూనియర్ మరియు సీనియర్ విభాగంలో జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల చైర్మెన్‌గా ఎంఈఓ బోయిని లింగయ్య, క్రీడల కన్వీనర్‌గా పిడి యాకయ్య, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డిలతో పాటు పిఈటిలు యాకయ్య, సుభాషిని, రియాజ్, మహేందర్, శ్రీను, మహేష్, అనిత, ప్రవలిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

శాలిగౌరారం 03 ప్రభాతవార్త



మండలంలోని పావురాలగూడెంకు చెందిన కడారి సందీప్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఐకాన్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి తక్షణ సాయం రూ.50 వేలను ఆర్థికసాయం అందజేసి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ టౌన్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేష్, శాలిగౌరారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమరయ్య, ఆకారం సర్పంచ్ సమరంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, పిచ్చయ్య, బాలశెట్టిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉపేందర్‌గౌడ్, చంటి తదితరులు ఉన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాగారం 03 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజీ సమీపంలో ఇటీవల కారు పల్సర్ బైక్ ఢీకొన్న సంఘటనలో గాయపడిన ఈటూరు గ్రామానికి చెందిన ఉప్పల శివ(21) హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుకొని ప్రయోజకుడు అవుతాడు అనుకున్న కొడుకు యాక్సిడెంట్‌కు గురై గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వారి రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

# పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

తిరుమలగిరి 03 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న మాదిగల ఏకైక లక్ష్యమైన ఏబిసిడి వర్గీకరణపై బిజెపి ప్రభుత్వం మాట



తప్పిందన్నారు. ఇప్పటికైన సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. ఈ నెల 19న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

నాగారం 03 ప్రభాతవార్త



నాగారం మండలం ఫణిగిరి గ్రామ సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముగ్గురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒకరు ప్రభుత్వ ఉద్యోగిగా మరో ఇద్దరు ప్రైవేట్ పాఠశాలలో విద్యను బోధిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి రత్నాకర్ మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో చిలుకూరి యాకోబు, చిలుకూరి శ్రీలత, చిలుకూరి లావణ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజర్, మాణిక్యం, భాస్కర్, జయరాజు, కిరణ్, మల్ల ప్రకాష్, కలమ్మ, మరియమ్మ, ధనమ్మ, యాదమ్మ, వసంత, మంజుల, స్వరూప, కవిత, కరుణ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ పండుగ

మోతె, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు విభాలపురం, నాగయ్యగూడెం, తదితర గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ పండుగను సాంప్రదాయసిద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బంధువులు, మిత్రులు రావడంతో గ్రామాల్లోని వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ పదవులు నియమించాలి

## - ఏకాభిప్రాయంతో నియమించుకుంటాం, పార్టీని పరిరక్షించుకుంటాం.

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నియమావళి ప్రకారం కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ పదవులు నియమించాలని, లేనిపక్షంలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ఏకాభిప్రాయంతో కమిటీలు ఏర్పాటు చేసుకొని రాబోయే ఎన్నికలలో పార్టీ ఉనికిని, గౌరవాన్ని కాపాడుతామని హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశంలో టిడిపి నేతలు తీర్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నేరేడుచర్లలో నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన పలు అంశాలు, తీర్మానాలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాబోయే ఎన్నికలలో నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాలు, మండలపరిధిలో గల కార్యకర్తల అభీష్టం మేరకు అభ్యర్థిని ఎంపిక చేయాలని, కార్యకర్తల అభిప్రాయం తెలుసుకోకుండా ఇటీవల నియామకం చేయబడిన పలు పార్టీ పదవుల పట్ల జాతీయ అధ్యక్షునికి తెలపాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. తెలంగాణతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు దేశంలో ఏ పార్టీ నియమించని విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పదవి, మరే ఇతర పదవులు గానీ, అన్ని మండలాల, గ్రామాల, టౌన్‌లకు సంబంధించిన కార్యకర్తల అభిప్రాయం తెలుసుకొని నియమించాలని పలుసార్లు మాజీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు, ప్రస్తుత అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు రాష్ట్ర పార్టీలో పదవులు, వివిధ హోదాలలో గల నాయకులకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జాతీయ పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల,



రెండు మున్సిపాల్టీలకు చెందిన పార్టీ కార్యకర్తలు నేరుగా విన్నపాలు సమర్పించామని అయినప్పటికీ ప్రస్తుత అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాకు తెలియకుండా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌ను నియమించడమే గాకుండా పలు రకాల పార్టీ పదవులుగానిమాకు ప్రాధాన్యత ఇవ్వకపోగా మమ్మలను పార్టీ నుండి తొలగిస్తామంటూ పార్టీని ప్రాణప్రదంగా పని చేయుచున్న మేము ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం అమానుషమని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్వాయి రమేష్, ఇంజమూరి వెంకటయ్య, పొనుగోటి జంగారావు, షేక్ అలీ, పాతకోటి లింగారెడ్డి, పోలగాని సురేష్, కొమరాజు అంజి, నేలపట్ల అంజయ్య, యరగాని సైదులు, చీకూరి గోవిందరావు, మంజునాథ శ్రీను, ఆవులపాటి శ్రీను, సత్యనారాయణచౌదరి, యలక వెంకటేశ్వర్లు, కందుల సురేష్‌చౌదరి, బొగ్గవరపు వీరభద్రయ్యాచారి, బొమ్మకంటి బ్రహ్మయ్య, ముదిరాజ్, రాయిరాల లింగయ్య, గుర్రం నాగరాజు, జనార్ధన్‌చౌదరి, తిరుమలగిరి గోవిందు, తమ్మిశెట్టి చిన్నప్ప, షేక్ కాశింసాబ్, భరత్‌రాజ్, తిరుపతి, ప్రకాశ్, వెంకన్నయాదవ్, వీరస్వామి, వెంకట కృష్ణ, జి.రామారావు, పి.అర్జున్, ఎ.పుల్లయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

అంగన్‌వాడి ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనంగా రూ.26వేలు అందించాలని, పెన్షన్ సౌకర్యంతోపాటు ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని, పదవీ విరమణ బెనిఫిట్స్ కింద ఉపాధ్యాయులకు రూ.10లక్షలు, సహాయకులకు రూ.5లక్షలు అందించాలని,వారి వేతనంలో సగభాగం పెన్షన్ కింద చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు దాటిన తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగులు వాలంటరి రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ అందించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు అందించాలని తదితర డిమాండ్లపై అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం సానుభూతితో సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా తెలంగాణ

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత.. ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ముత్యాలమ్మ, అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ గుడులను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా నిర్మించే ప్రతి దేవాలయానికి ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందన్నారు.



మతాలకు అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడంనేది తెలంగాణ మినహా మరెక్కడ లేదన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, ఎంపిటిసి గోపిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి: బీర్ల ఐలయ్య

ఆలేరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

యువత ఉపాది మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రోజున స్థానిక ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ సిద్ధివినాయక ఎంటర్‌ప్రైజెస్ యజమాని చిన్న యాదగిరి, అజయ్ షాపులో ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం చిన్నం యాదగిరి మాట్లాడుతూ మావద్ద అతి తక్కువ ధరలో నాణ్యమైన నూతన గృహం ఏర్పాటు కోసం అన్ని రకముల పరికరాలు దొరుకునని చెప్పారు. కావున ఆలేరు పట్టణ ప్రజలు అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్,



వట్టిపల్లి సిద్దిరాజు, ఒబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగిడి శ్రీశైలం, రవి, వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా శ్రావణ మహాసంకష్ట హరచతుర్థి సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హోమములు, హారతులు, విశేషపూజలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. గణపతి స్వామివారికి ప్రీతిపాత్రమైన సంకష్టహర చతుర్థి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోగల దేవాలయాలలో, పరిశ్రమలలోని కాలనీలలో గల దేవాలయాలలో, సువర్ణసిమెంట్ ఆవరణలో గల గణపతి స్వామివారి ఆలయంలో శ్రావణ మహా సంకష్ట హరచతుర్థి అర్చనలు, అభిషేకములు శాస్త్రోక్తంగా వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, బానుకిరణ్‌శర్మ, సురేందర్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోప నాగకృష్ణమా చార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 5వ వార్డు ఎన్‌టిఆర్‌నగర్‌లో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివసత్తులు, మహిళలు బోనాలతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించి ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అలక సరిత సైదిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంటా జ్యోతి, నాయకులు గంటసైదులు, మారయ్య, వెంకన్న, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ మందు పిచికారీ

నూతనకల్ 03 ప్రభాతవార్త



వానకాల సమయంలో దోమలు తీవ్రతను గమనించిన మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం దోమల నివారణ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల తీవ్రతతో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయని తాము నివసిస్తున్న పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ లేకుండా ఉంచి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి సిఎం కెసిఆర్

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం, కెసిఆర్ భాగస్వామ్యం
- రైతులకు,బిడి కార్మికులకు,దళితులకు అండగా కెసిఆర్ సర్కార్
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రైతు పక్షపాతి సిఎం కెసిఆర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 4 వేల కోట్లు ఇందిరమ్మ ఇంటి పెండింగ్ బిల్లులను కట్టింది కెసిఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ రుణాన్ని తెలంగాణ ప్రభుత్వం 25 వేలు కట్టింది వాస్తవం కాదా అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో ఓటు అడిగే హక్కు మాకే ఉందని,రై తుబంధు, రైతు రుణమాఫీ,రైతు భీమాతో రైతులను ఆదుకు న్నామని, మీకు రైతుల ఓటు అడిగే హక్కు కూడా లేదని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.బిడి కార్మికులను పెన్షన్తో ఆదు కున్నాం, ఆడబిడ్డలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్కు లేదని,దళితులకు దళితబంధు ఇచ్చి ఆదుకున్నామని, ఆడబిడ్డల వివా హానికి, కళ్యాణ లక్ష్మి, షాదిము బారక్లతో ఆదుకు న్నామని, మహిళల ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.చేనేతకు ప్రభుత్వం ఇస్తున్న కృషి గతంలో లేనందువల్ల సిరిసిల్లను ఉరిసిల్ల అనలేదా పేపర్లలో రాలేదా అని ప్రశ్నించారు. నేతన్నలని, గొల్లకురుమ,గౌడ కులన్నీ ఆదుకున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం కాదా అని అన్నారు.కాంగ్రెస్ నాయకులు అందరూ సోనియా గాంధీ మీద ఒటు పెట్టి మద్యం మానే యండి.మీరు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలో కెసిఆర్ ప్రభుత్వం వాటా ఉంది.20 వేల బిడి కార్మికులకు ఇప్పటి వరకు 1 లక్ష 70 వేల వరకు వారి ఖాతాల్లో జమ.రాష్ట్రంలో 12 లక్షల మంది ఆడబిడ్డల కళ్యాణ లక్ష్మి అమలు చేశాం.డబుల్ బెడ్రూం ఇండ్లలో దళితులకు రిజర్వేషన్,మొదట కళ్యాణలక్ష్మి పథకం దళితులకు అమలు.గృహలక్ష్మి పథకం,రుణమాఫి కొంత కరోనా వల్ల ఆలస్యం అయ్యింది.4 వేల కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల బ్యాంక్ల రుణమాఫీ చేసిన ఘనత కెసిఆర్కే దక్కుతుందని అన్నారు.కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్లలో కెసిఆర్ భాగస్వామ్యం ఉందని,80 శాతం మంది బిసి,ఎస్సీ,ఎస్టీలకు రుణమాఫీ నిధులు ఖర్చు చేశామని,అన్ని కుల వృత్తులు అభివృద్దికి కృషి చేస్తున్నామని,మద్యంపై ప్రభుత్వం ఆధారపడి ఉందని అంటే ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ పైన ప్రమాణం చేసి మద్యం మానేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలే శంకర్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఒల్లెం మల్లేశం,దుమల రాజ్కుమార్,రైతు బంధు మండల కన్వీనర్ జంబర్తి శంకర్,మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఉరుములు,పిడుగులతో కురుస్తున్న వర్షాలకు చెట్ల కిందకు ఎవరు కూడా వెల్లద్దు
- సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్లలో ఎడతెరిపి లేకుండా ఉరుములు, పిడుగులతో పాటు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ డిఎస్పి ఉదయ్ రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్న ప్రజలు బయటకు రావద్దని అన్నారు. పిడు గులు, ఉరుములతో వర్షాల పడుతున్న సమ యంలో చెట్ల కింద ఉండకూడదని అన్నారు. పట్టణానికి చెందిన వ్యక్తి స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడెందుకు వెళ్లగ వర్షం పడుతుడడంతో ఓ చెట్టు కిందకి వెళ్లి నిలబడగా అకస్మాత్తుగా పిడుగు పడడంతో యువకుడు అక్కడి కక్కడే మృతి చెందాడు. వర్షాల దృష్ట్య వాగులు, పొంగిపొర్లి చెరువులు కుంటలు నిల బడకుం డలాగా ఉన్నాయి కావున ప్రమాద కరంగా ఉన్న చెరువులు కుంటలు వద్ద పిల్లలు యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళోద్దని అన్నారు. వర్షానికి ప్రజలు గ్రామీ ణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమ త్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100 సమాచారం అందించాలని కోరారు.

# 28వ డివిజన్ ప్రజలతో సమావేశమైన మంత్రి గంగుల

- సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి గంగుల

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

అశోక్ నగర్ 28వ డివిజన్లో వాసవి లైన్-1, లైన్-2లకు చెందిన స్థానికులతో సమావేశాన్ని నిర్వహించారు. వాసవి హైట్స్లో నిర్వహించిన ఈ సమావేశానికి మేయర్ సునీల్రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ హాజరై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే డివిజన్లో చాలా వరకు సమస్యలను పరిష్కరించామని, మిగిలిపోయిన చిన్న చిన్న సమస్యలను సైతం త్వరలోనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అయితే కరీంనగర్ అభివృద్ధి ప్రధాత మంత్రి గంగుల కమలాకర్ అని, మరోసారి గంగుల అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన సీఎం కేసీఆర్కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గంగులకే మా ఓటు వేసి గెలిపించుకుంటామని ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నక్క కృష్ణ, వంగల పవన్కుమార్, వాసవి వీధి 1వ డివిజన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, రెండవ వీధి



అధ్యక్షులు మల్లేశము రతన్, కృష్ణ, హరీష్, ప్రసాద్, నాగభూషణం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో గల రవీంద్రనాథ్ ఠాగూర్ నగర్ సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకులు ముదిగంటి రవీంధర్రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బిజెపి నాయకులు భోగ శ్రావణి,మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి,కౌన్సిలర్ మల్లవ్వతిరుమల్లయ్య,తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఎన్నికైన సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాపన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజిరెడ్డిఅసోసియేటెడ్ అధ్యక్షులు కోలగాని రాజు,ఉపాధ్యాక్షులు వడ్లకొండ శ్రీకాంత్,ద్యావరా శ్రీనివాస్,కోశాధికారి లవంగం మల్లేశం, సం యుక్త కార్యదర్శి,నిమిష కవి దశరథం,ఆర్గనైజింగ్ కార్యదర్శి,పేరం గోపి కృష్ణ,ప్రచార కార్యదర్శి,వరకాల వేణుగోపాల్,లీగల్ అడ్వైజర్ గుడ్ల కిరణ్,రాములు, అరుణ్,నారాయణరెడ్డి, సతీష్,ప్రజా ప్రతినిధులు కాలనీ వాసులు తదితరులు ఉన్నారు

## చల్లూరులో వివాహానికి హాజరైన ఎమ్మెల్యే ఈటల

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పాకాల సత్యనారాయణ రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి వివాహం ఆదివారం మండలంలోని చల్లూర్ వెంకటేశ్వర గార్డెన్ లో జరుగగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బిజెపి నేతలతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా బిజెపి నేతలు పెద్ది మల్లారెడ్డి, పుప్పాల రఘు, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, మండల నేతలు మోటం వెంకటేష్, ఉడుత కుమార్, దాసరపు రాజు, అఖిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు

మెట్పల్లి టౌన్ - ప్రభాతవార్త :



భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో, రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్రావు తెలిపారు. ఆదివారం బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో నిర్వహించిన టెలికాన్ఫిరెన్స్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి తీర ప్రాంతాల ప్రజలు గోదావరి వద్దకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళకుండా ఇంటి వద్దనే ఉండాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఇబ్బందులు కల్గకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు

-కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:



సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను ఈనెల 30 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యం ప్రియులు ఆగడాలకు కళ్ళెం వేయడంతో పాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.